విత్తన సేకరణలో రైతులు



- సాగర్ ఆయకట్టులో సాగుకు సమాయత్తం
- 545 అడుగులకు చేరిన జలాశయం నీటి మట్టం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కృష్ణమ్మ పరవళ్లతో నాగార్జున సాగర్ జలాశయంలో నీటి నిల్వలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో కుడి కాల్వ ఆయకట్టు రైతులు సాగుకు సమాయత్తమవుతున్నారు. విత్తనాల సేకరణలో నిమగ్నమయ్యారు. దుకాణాలకు వెళ్లి రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాల్లో నారుమళ్లు సాగు చేపడుతున్నారు. కుడి కాల్వకు నీరు విడుదల చేయగానే నాట్లు వేసే దిశగా రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలతో సాగర్ నీటి మట్టం గణనీయంగా పెరుగుతోంది. ఆల్మట్టి నుంచి లక్ష, తుంగభద్ర నుంచి 43 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌కు శుక్రవారం 1,24,111 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా రాత్రికి 200 టీఎంసీలకు చేరింది. దీంతో కుడి కాల్వ ఆయకట్టులో సాగుకు భరోసా వచ్చింది. జిల్లాలో 1,33,400 ఎకరాల్లో వరి సాగు అవుతుందని, అందుకు 26,825 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. బీపీటీ 5204, జేజీఎల్ 354, కేఎన్ఎమ్ 1638, ఎన్ఎల్ఆర్ 34449, అంకుర్ సోనా, హెచ్ఎంటీ, బీపీటీ 2782, బీపీటీ 2846 రకాల విత్తనాలు సరిపడా నిల్వలు డీలర్ల వద్ద ఉంచాలని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు సూచించారు. అవసరం మేర రైతులకు సకాలంలో విత్తనాలను సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నరసరావుపేటలో 30 కేజీల వరి విత్తనం రూ.1350కి విక్రయిస్తున్నారు. గత ఏడాది విత్తన కొరత వెంటాడింది. ఈ సారి ఆ పరిస్థితి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



నరసరావుపేటలోని షాపులో వరి విత్తనం కొనుగోలు చేస్తున్న రైతులు

విద్యుత్ సరఫరాలో.. అంతరాయాలపై దృష్టిసారించాలి

- సెక్షన్ స్థాయిలో సూర్యఘర్ కనెక్షన్‌లు పెంచాలి
- సమస్యలుంటే నేరుగా కలవొచ్చు
- ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

ప్రతి ఒక్కరికీ పోషణ అందేలా..

- ఐసీడీఎస్‌లో లబ్ధిదారుల ముఖ ఆధారిత హాజరు
- సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు
- పోషణ్ ట్రాక్ యాప్‌లో వివరాల నమోదు

8

ఇలా అయితే.. మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారు

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి అసంతృప్తి

గంజాయి కేసులో వైసీపీ నాయకుడి అరెస్ట్

తహసీల్దార్ వైవీ కుటుంబరావు సస్పెన్షన్

కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలు

6

మార్గదర్శకుల కోసం.. ఎదురు చూపులు

జిల్లాలో పీ-4కు 63,912 కుటుంబాల ఎంపిక

- దత్తత తీసుకునేవారి కోసం తలమునకలు
- ప్రజా ప్రతినిధుల నుంచి రాని స్పందన
- ఆగస్టు -15న గడువు.. మార్గదర్శకుల ఎంపికలో పడని అడుగు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్‌నర్‌షిప్(పీ4) కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. సంపన్న కుటుంబాలు సమాజంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. సాయం పొందే కుటుంబాలను బంగారు కుటుంబా లని, సాయం చేసే వారిని మార్గదర్శులని పిలుస్తారు. జిల్లాలో బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. మార్గదర్శులను ఎంపిక చేసే ప్రక్రియలో అధికారులు తలమునకలవుతున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే లు ప్రజా ప్రతినిధులు ముఖ్య పదవుల్లో ఉన్న వారు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ఇటీవల కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. వారి నుంచి ఇంకా స్పందన లేదు.



63,912 బంగారు కుటుంబాలు..

వివిధ వడపోతల అనంతరం జిల్లాలో 63,912 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. వీరి వివరాలను పీ-4 వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఈ కుటుంబాల్లో చదువుకురేవారుంటే ఆర్థికంగా సాయం, నిరుద్యోగులకు ఉపాధి, నైపుణ్య శిక్షణ అందించాలి. భవిష్యత్తులో ఆ కుటుంబం మరొకరిపై ఆధారపడకుండా మార్గం చూపించాలి. నియోజకవర్గాల వారీగా చూస్తే.. నరసరావుపేటలో 8,111, చిలకలూరిపేటలో 9,818, గురజాలలో 8,439, మాచర్లలో 10,394, పెదకూరపాడులో 9,214, సత్తెనపల్లిలో 8,085, వినుకొండలో 9,850 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు.

జిల్లా అధికారికి.. ఒక కుటుంబం

జిల్లా స్థాయి అధికారులందరూ ఒక బంగారు కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్ర స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేందుకు.. అన్ని రకాల చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ నెల 17 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సభలు నిర్వహించనున్నారు. అలాగే.. ఈ నెల 21 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల (మిగతా 6వ పేజీలో)



గురజాల ఆర్డీవో కార్యాలయం

సర్వర్.. డౌన్

- వేలల్లో దరఖాస్తుల పెండింగ్
- జిల్లాలో రైతులు, విద్యార్థుల అవస్థలు

పిడుగురాళ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పొలాన్ని ఆన్‌లైన్ చేసుకునేందుకు రైతులు.. ధ్రువీకరణపత్రాల కోసం విద్యార్థులు.. రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తుంటే సర్వర్ డౌన్ అనే సమాధానాలతో అధికారులు సరిపెడుతున్నారు. గత పది రోజులుగా జిల్లాలోని పలు మండలాల్లో ఇదే పరిస్థితి. దీంతో అన్నదాత సుఖీభవ పథకం కోసం పొలాన్ని ఆన్‌లైన్ చేసుకోలేక రైతులు, ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌కు అవసరమైన కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందుకోలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సర్వర్ రావడం లేదు.. మేము ఏమీ చేయలేమని అధికారులు చెప్తున్నారు. గత కొన్ని రోజులుగా రైతులు భూములకు సంబంధించి 1-బీ, అడంగల్ నమోదు, విద్యార్థుల ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి దరఖాస్తులు వేలల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఒక్క గురజాల డివిజన్‌లోనే 500కు పైగా వివిధ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వర్ డౌన్‌తో అధికారులు ఎటువంటి ధ్రువీకరణ పత్రాలను జారీ చేసేందుకు వీలు లేకుండా పోయింది. దీంతో ఇంజనీరింగ్‌లో చేరే విద్యార్థులు కౌన్సెలింగ్‌కు అవసరమయ్యే ధ్రువీకరణ పత్రాలు సరైన సమయంలో అందుతాయో లేదో అన్న ఆందోళనలో ఉన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న వేళ బ్యాంక్‌ల్లో రుణాలకు 1-బీ, అడంగల్ నమోదు రైతులకు తప్పనిసరి. ఈ పరిస్థితుల్లో కొన్ని రోజులుగా సర్వర్ సమస్య నెలకొన్నా అధికారులు సరి చేయడంలేదని రైతులు వాపోతున్నారు.

సాంకేతిక సిబ్బంది లేరా..

రెవెన్యూ శాఖలో సర్వర్ పనితీరును పర్యవేక్షించేందుకు డివిజనల్, జిల్లా స్థాయిలో సాంకేతిక సిబ్బంది ఉంటారు. పది రోజులుగా సర్వర్ సమస్య ఉన్నా వారు ఏమి చేస్తున్నారో తెలియడంలేదు. సర్వర్ సమస్య గురించి డివిజన్, జిల్లా స్థాయిలోని సాంకేతిక బృందం పట్టించుకోవడం లేదని సమాచారం.

సర్‌చార్జిలో తేడాలు

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్‌కు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ నుంచి రావాల్సిన సర్‌చార్జి చెల్లింపుల్లో భారీ తేడాలు కనిపిస్తున్నాయి. చెల్లింపులకు సంబంధించి రిజిస్ట్రేషన్, జడ్పీ అధికారుల లెక్కలకు పొంతన ఉండటం లేదు. 2022-2023 నుంచి 2024-2025 వరకు రూ.60 కోట్ల వరకు సర్‌చార్జి రూపేణా జడ్పీకి గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని రిజిస్ట్రేషన్ల శాఖ చెల్లించాలి. గత ప్రభుత్వ హయాంలో జడ్పీ అధికారులు పలుమార్లు రిజిస్ట్రేషన్ శాఖకు లేఖలు రాసినా పెద్దగా స్పందన లేదు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సర్‌చార్జి చెల్లింపులపై చర్చించేందుకు గురువారం జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా, సీఈవో జ్యోతిబసు మూడు జిల్లాల రిజిస్ట్రార్లతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో అధికారుల మధ్య లెక్కల్లో వ్యత్యాసాలను గుర్తించారు. సర్‌చార్జి రూపేణా గడచిన నాలుగేళ్లలో జడ్పీకి రూ.60 కోట్లు వరకు రావాల్సి ఉంది. అయితే రూ.37 కోట్లు మాత్రమే జమ అయినట్లు జడ్పీ అధికారులు చెప్తున్నారు. మిగిలిన రూ.23 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారన్న అన్న దానిపై రిజిస్ట్రేషన్ అధికారులు స్పష్టత ఇవ్వలేదని జడ్పీ వర్గాలు చెబుతున్నాయి. చెల్లింపుల విషయంలో వ్యత్యాసం కనపడుతున్నందున మరో వారంలో పూర్తి సమాచారంతో వస్తామని రిజిస్ట్రార్లు జడ్పీ అధికారులకు చెప్పినట్లు తెలుస్తుంది.

ఏమయ్యాయి.. ఎటుపోయాయి..

గుంటూరు జిల్లా నుంచి 2022-2023, 2024-2025 జూన్ వరకు సర్‌చార్జి రూ.23 కోట్ల వరకు రావాల్సి ఉంది. అయితే మొత్తం చెల్లించేశామని రిజిస్ట్రేషన్ అధికారులు చెప్తుండగా రూ.17.28 కోట్లు మాత్రమే జమైనట్లు జడ్పీ అధికారులు తేల్చారు. అయితే మిగిలిన రూ.5.72 కోట్లు ఏమయ్యాయి.. ఎటుపోయాయో అంతుపట్టడంలేదు. పల్నాడు జిల్లా నుంచి రూ.25 కోట్లకు రూ.13.9 కోట్లు మాత్రమే జమ అయినట్లు చెబుతున్నారు. రూ.15.11 కోట్లు జమ అయినట్లు పల్నాడు జిల్లా రిజిస్ట్రార్ చెబుతున్నారు. లెక్కల్లో ఇంత పెద్ద మొత్తంలో తేడాలు గమనించిన అధికారులు సర్‌చార్జి సొమ్ము ఎక్కడకి పోయిందో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.

- రూ.60 కోట్లకు రూ.37 కోట్లే జమ
- పొంతన లేకుండా రిజిస్ట్రేషన్, జడ్పీ లెక్కలు
- సమాచార లోపంతోనే తేడాలంటోన్న రిజిస్ట్రార్



బాపట్లలో ఇచ్చింది ఎక్కువ..


గుంటూరు, పల్నాడు జిల్లా అధికారులు తక్కువ ఇచ్చి ఎక్కువ ఇచ్చినట్లు చెబుతుంటే బాపట్ల జిల్లాలో మాత్రం ఎక్కువ ఇచ్చి తక్కువ ఇచ్చినట్లు చెబుతున్నారు. బాపట్ల నుంచి జిల్లా పరిషత్‌కు రూ.12 కోట్లు రావాల్సి ఉండగా, రూ.7.74 కోట్లు జమ చేశారు. కానీ బాపట్ల రిజిస్ట్రార్ రూ.5.86 కోట్లు మాత్రమే ఇచ్చినట్లు చెబుతున్నారు. జడ్పీకి సర్‌చార్జి చెల్లింపుల్లో నెలకొన్న గందరగోళం అంతా సమాచార లోపం వల్లేనని గుంటూరు రిజిస్ట్రార్ శైలజ తెలిపారు.




అమరావతి బస్టాండ్.. అధ్వానం

- స్వీపరే కంట్రోలర్ బాధ్యతల నిర్వహణ
- పర్యాటక కేంద్రంలో ప్రయాణికుల ఇక్కట్లు

అమరావతి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అమరావతి.. ప్రపంచ పర్యాటక కేంద్రం.. ప్రసిద్ధ శైవ ఆరామం.. బౌద్ధుల సందర్శనా స్థలి.. కేంద్ర ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన వారసత్వ నగరం. ఇంతటి ప్రసిద్ధి చెందిన అమరావతిలో ఆర్టీసీ బస్టాండ్ అధ్వానంగా ఉంది. నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నా కనీస సౌకర్యాలు లేవు. 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ఆలనాపాలనా లేక శిథిలావస్థకు చేరు కుంది. శ్లాబుకు లీకులతో చిన్నపాటి వర్షం కురిసినా బస్టాండ్‌లో ప్రయాణికులు ఉం డే పరిస్థితిలేదు. గోడలకు పగుళ్లతో ప్రయాణికులు ఆందోళన చెందుతు న్నారు. ఫ్లోరింగ్ టైల్స్ పగిలి గుంతలతో నిండి పోయింది. రాత్రి వేళలో కరెంట్ పోతే అంధకారమే. బస్టాండ్ పరిసరాలు పిచ్చి చెట్లు, మురుగునీటి గుంతలతో నిండి దోమలు, దుర్వాసనతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయా ణికులు అల్లాడుతున్నారు. బస్సుల సమాచారం అందించే కంట్రోలర్ నియామకం జరగలేదు. దీంతో బస్టాండ్‌లో పనిచేసే స్వీపరే కంట్రోలర్ విధులు నిర్వహిస్తుంటారు. దీంతో ఆటోలను నియంత్రించే వారే లేకుండా పోయారు. ఇక నైట్ హాల్ట్ డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఇనుప మంచాలపై సరైన బెడ్లు కూడా లేవు. నవ్యాంధ్ర రాజధాని నిర్మాణ పనులు జరుగుతున్న తరుణంలో వారసత్వ అమరావతి కూడా రాజధానిలో కలవనున్నందున ఈ బస్టాండ్‌ను డిపోగా మార్చి ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని ప్రయాణి కులు కోరు తున్నారు.



గోడలకు పగుళ్లు...



ఫ్లోర్ టైల్స్ ముక్కలు

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పిడుగురాళ్లలోని ఎన్టీఆర్ మార్కెట్ యార్డు చైర్మన్, పాలకవర్గ సభ్యులు పదవీ బాధ్యతల స్వీకారోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం మార్కెట్ కమిటీ, వ్యవసాయ శాఖలను నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. రైతులకు టార్పాలిన్ పట్టలు, తైవాన్ స్ప్రేయర్లు కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయశాఖకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మార్కెట్ కమిటీల పర్యవేక్షణలో సకాలంలో ఎరువులు, విత్తనాలు రైతులకు అందేలా ప్రభుత్వం చూస్తుందన్నారు. అనంతరం కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, చైర్మన్‌గా తురకా వీరస్వామి, వైస్‌చైర్మన్‌గా షేక్ మీరాసాహెబ్, సభ్యులుగా చల్లగుండ్ల రూబేన్, దూదేకుల ఖాశింబీ, గరికపాటి విజయలక్ష్మి, జక్కుల తిరుపతయ్య, నెక్కంటి భూలక్ష్మి, పాదర్తి రాజేశ్వరి, పణితి ఇంద్ర, వెంకటేశ్వర్లు నాయక్, షేక్ షబ్బీర్, రమణ, ఆత్మకూరి బాలభారతి, బచ్చు సురేష్‌బాబు, పల్నారి ధనుంజయలు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో సాగర్ పీసీ చైర్మన్ పులుకూరి కాంతారావు, జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

ప్రభుత్వ ఉద్యోగులకూ ప్లాట్లు

- జగనన్నకాలనీల్లో వైసీపీ కార్యకర్తలకే స్థలాలు
- పునః పరిశీలనలో వెలుగు చూస్తోన్న నాటి అక్రమాలు



లెనిన్‌నగర్ సమీపంలోని జగనన్న కాలనీ

పిడుగురాళ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల 26వ వార్డుకు చెందిన నాగుల్‌మీరా ప్రభుత్వ ఉద్యోగి.. అదేవార్డులో షేక్ సైదా ఆదాయపన్ను చెల్లింపుదారుడు.. వెంకటలక్ష్మి అనే మహిళకు పట్టణ పరిధిలో వెయ్యి చదరపు అడుగులు కన్నా ఎక్కువ నివాస గృహం ఉంది.. అయినా వీరంతా జగనన్నకాలనీలో పట్టాదారులు. ఇలా నియోజకవర్గ పరిధిలో వెయ్యిమంది దాకా అనర్హులకు జగనన్న కాలనీల్లో స్థలాల కేటాయింపు జరిగినట్లు అధికారుల విచారణలో వెలుగుచూసింది. అర్హతతో సంబంధం లేకుండా వైసీపీ కార్యకర్త అయితే చాలన్నట్లుగా నాడు జగనన్న కాలనీల్లో పట్టాలు మంజూరైనట్లు తెలుస్తోంది. వైసీపీ నేతలు పెట్టిన జాబితాను అప్పటి రెవెన్యూ అధికారులు అడ్డం చెప్పకుండా ఆమోదించినట్లు అర్థమవుతోంది. ఇదే అవకాశంగా అధికారులు కూడా వాస్తు ప్రకారం ఈశాన్యం ప్లాట్లు కావాల్సిన వారికి అడిగినంత తీసుకుని ఇచ్చేశారని సమాచారం. పిడుగురాళ్ల, దాచేపల్లి, మాచవరం, గురజాల మండలాల్లో సుమారు 14,496 మందికి జగనన్న కాలనీల్లో స్థలాలు కేటాయించగా వీరిలో ఎక్కువ మంది వైసీపీ నేతల అనుయాయులు, వారి అనుచరుల కుటుంబాల వారే ఉన్నారని సమాచారం. వలంటీర్ల నుంచి కౌన్సిలర్లు, నాయకుల పరిధిలో జాబితాలు తయారు చేసే అవకాశం ఉండటంతో ఎవరికి చిక్కినంత వారు నొక్కేసి జాబితాలో చోటు కల్పించారని సమాచారం. అర్హతతో సంబంధం లేకుండా నిబంధనలను పక్కనపెట్టి మన పార్టీవాడైతే చాలన్నట్లు స్థలాలు కేటాయించారు. ఆ జాబితాలను అప్పటి అధికారులు పరిశీలించకుండా ఆమోదించారు. దీంతో పలువురు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబీకులు కూడా ప్లాట్లు పొందారని తెలుస్తోంది. ప్లాట్ల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై రెవెన్యూ అధికారులకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందడంతో జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టారు. జాబితాల ఆధారంగా పునః పరిశీలన చేపట్టగా అనేక అక్రమాలు వెలుగుచూశాయి. నియోజకవర్గంలో సుమారు వెయ్యి వరకు అనర్హులు ప్లాట్లు పొందినట్లు అధికారులు గుర్తించారు. వారికి నోటీసులను అందజేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.



జూలకల్లు సమీపంలో పిచ్చిచెట్లలో జగనన్న కాలనీ

మార్గ దర్శకుల కోసం ఎదురుచూపులు

(5వ పేజీ తరువాయి)

వద్దకు వెళ్లి వారికి ఏ విధమైన సాయం కావాలో తదితర వివరాలపై సర్వే నిర్వహించనున్నారు.

ఆగస్టు-15.. టార్గెట్

ఆగస్టు 15వ తేదీ కల్లా అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులను గుర్తించాలని లక్ష్యంగా నిర్ణయించారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం పరిశ్రమల శాఖ, డీఈవో, ఎస్ఎస్ఏ ఏపీసీ, డీపీఓ, డీఎంహెచ్ఓ, డ్రగ్స్ ఏడీ, డీటీసీ, డీసీఓ తదితర అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు.. ఎన్ఆర్ఐ, ఎన్ఆర్ఈలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్ తదితర అన్ని రకాల సంస్థలు, అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించనున్నారు. మార్గదర్శకులకు సంబంధించి అవగాహన కల్పించనున్నారు.

బావ మరిది చేతిలో బావ హతం

పొన్నూరుటౌన్, చేబ్రోలు, జులై11(ఆంధ్రజ్యోతి): వ్యసనాలకు బానిసై ప్రతి రోజు సోదరిని ఇబ్బంది పెడుతున్న బావను బావమరిది హత్య చేసిన ఘటన శుక్రవారం చేబ్రోలు మండలం, గుండవరం గ్రామంలో చోటు చేసుకుంది. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం.. గుండవరం గ్రామానికి చెందిన నన్నపనేని కృష్ణబాబు (35)కి అదే గ్రామానికి చెందిన మక్కే భువనేశ్వరితో 12 ఏళ్ల క్రితం వివాహం అయింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వ్యవసాయం చేసే కృష్ణబాబు కొంతకాలంగా మద్యానికి బానిసగా మారాడు. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు ఇద్దరి మధ్య తరచూ ఘర్షణ నడుస్తోంది. శుక్రవారం కూడా భార్యాభర్తల మధ్య గొడవ జరగగా భువనేశ్వరి తన సోదరుడు గోపికి ఫోన్ చేసి విషయం చెప్పింది. అక్కడికి చేరుకున్న గోపీ.. సోదరితో గొడవ పడుతున్న బావను క్షణికావేశంలో కర్రతో తలపై బలంగా కొట్టాడు. స్థానికులు అతనిని వడ్లమూడిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తల్లి వీరకుమారి ఫిర్యాదు మేరకు చేబ్రోలు పోలీసులు కేసు నమోదు చేశారు.

SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE

e-Procurement Tender Notice

Tender Notice No. 10/2025-26/E1/SAPMPLTY, Dt. 11-07-2025

1	No. of works	14 Nos. (CIIP & Mpl. Funds)
2	Total Value of Works	198.14 Lakhs
3	Bid Document Download Starting Date	12/07/2025 11:00 AM
4	Bid Document Download End Date	28/07/2025 2:00 PM
5	Last Date & Time for receipt of bids	28/07/2025 3:00 PM
6	Bid Opening Date	28/07/2025 4:00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- **Commissioner,** SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE

ఇలా అయితే.. మొత్తం పొగాకు ఎప్పటికి కొంటారు

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి అసంతృప్తి

యడ్లపాడు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 20 రోజులు గడుస్తున్నా కేవలం 5 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయడంపై చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలా అయితే అధికారులు 99 వేల క్వింటాళ్ల పొగాకును ఎప్పటికి కొంటారని అధికారులను ప్రశ్నించారు. యడ్లపాడు మండలంలోని స్పైసెస్ పార్కులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. రైతు సమస్యలు విన్న ప్రత్తిపాటి కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంపై అధికారుల్ని నిలదీశారు. అవసరమైతే మాన్యువల్‌గా వివరాలు తీసుకుని.. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రోజుకు 300 క్వింటాళ్లు మాత్రమే కొనడంపై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఇదే విధంగా కొనుగోళ్లు జరిగితే మొత్తం పొగాకును ఎప్పుడు కొంటారని ప్రత్తిపాటి మార్క్‌ఫెడ్ అధికారులను నిలదీశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పొగాకు రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో కూలీలు దొరక్క రైతులు పండాకును కొనుగోలు కేంద్రాలకు తెస్తున్నారని, దానికి కూడా క్వింటాకు రూ.4 నుంచి రూ.5వేలు ధర చెల్లించేలా చూడాలన్నారు. సమస్యలపై అప్పటికప్పుడే మార్క్‌ఫెడ్ ఎండీ ఢిల్లీరావుతో మాట్లాడిన ప్రత్తిపాటి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలను ఆయనకు తెలియజేశారు. యుద్ధప్రాతిపదికన పొగాకు కొనుగోళ్లు జరిగేలా వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడుతో మాట్లాడతానని ప్రత్తిపాటి రైతులకు హామీ ఇచ్చారు. అవసరం అయితే ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యను వివరిస్తానన్నారు.



పొగాకు కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ ఎండీ ఢిల్లీరావుతో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

పెంచిన తల్లి మందలించిందని..

యువకుడి ఆత్మహత్య



శివనాగరాజు మృతదేహం

మాచర్ల రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పెంచిన తల్లి మందలించిందని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాచర్ల మండలం భైరవునిపాడులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మ పాల శివనాగరాజు (23) తన మూడేళ్ల వయస్సులో తల్లి మరణించగా బాబాయి బొమ్మపాల అంజయ్య, నాగమ్మ దంపతుల వద్ద పెరిగాడు. ఈ నెల 9న పెంచిన నాగమ్మ ఏదైనా పని చేయొచ్చు కదా అని మందలించడంతో మనస్థాపానికి గురయ్యాడు. అదే రోజు పొలం వెళ్లి అక్కడ గడ్డి మందు తాగి.. ఈ విషయాన్ని అంజయ్యకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో వెంటనే అంజయ్య పొలానికి వెళ్లి బైకుపై కొడుకుని ఎక్కించుకొని పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకొచ్చాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి గుంటూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి శివనాగరాజు మృతి చెందాడు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

మాచర్ల రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం శుక్రవారం నాటికి 535.30 అడుగులు ఉంది. ఇది 199.54 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ 1100 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4144 క్యూసక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 5244 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 1,24,800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను జూలై 23, 2025న ఇ-వేలం నిర్వహించడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం https://jewel-auction.procuretiger.com ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు	రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: బరంపూర్ - గోసానినాగాన్		శాఖ పేరు: సిల్‌చార్	
439562000772	రాఫ్లో శ్రీకాంత్ కుమార్	061962007516	కంచర్ల కిరణ్ కుమారి

తేది: 12.07.2025
ప్రదేశము: ఆంధ్ర, గుంటూర్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

తహసీల్దార్ వైవీ కుటుంబరావు సస్పెన్షన్

కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాలు



తహసీల్దార్ వైవీ కుటుంబారావు

దాచేపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూముల వ్యవహారంలో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో గతంలో దాచేపల్లిలో పనిచేసిన ప్రస్తుతం గురజాల తహసీల్దార్ వైవీ కుటుంబరావును సస్పెండ్ చేస్తూ పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దాచేపల్లి మండలంలోని కేసానుపల్లి, గామాలపాడు, మాదినపాడు, పెదగార్లపాడు, భట్రుపాలెం గ్రామాల్లో ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర్లపై అక్రమాలకు పాల్పడ్డారని తహసీల్దారు ప్రధానంగా రోపణలున్నాయి. సర్వే నంబర్లు 85/1, 348/15/7, 108/18/272, 595/1ఏ, 595/2ఏ, 334/4/1 భూముల్లో అక్రమాలు జరిగినట్టుగా అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. మరో ఆరు నెలల్లో పదవీ విరమణ చేయనున్న తహసీల్దార్ కుటుంబరావును సస్పెండ్ కావడంపై రెవెన్యూ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో కూడా దాచేపల్లి మండలంలో తంగెడ, పెదగార్లపాడు, కేసానుపల్లి, పందుగుల తదితర గ్రామాల్లో సుమారుగా రెండు వేల ఎకరాల్లో అవకతవకలు జరిగాయని, భూములు అన్యాక్రాంతమయ్యాని గతంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆరోపణలపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకొనేందుకు అధికారులు దృష్టి సారించారు. ఈ అక్రమాల్లో మరి కొంత మంది వ్యక్తుల పేర్లు కూడా బయటకు వచ్చే అవకాశం ఉందని రెవెన్యూ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకి నేషనల్ ఐకాన్ అవార్డు



కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే చేతులు మీదుగా అవార్డు అందుకుంటున్న జాస్తి వీరాంజనేయులు

నరసరావుపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రతిష్టాత్మకమైన నేషనల్ ఐకాన్ అవార్డు పురస్కారాన్ని అందుకున్నారు. ఢిల్లీలోని తీన్ జనవరి మార్గ్‌లోని ప్రధానమంత్రి సంగ్రహాలయలో గురువారం రాత్రి కార్యక్రమం జరిగిం ది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిక శాఖ సహాయ మంత్రి రాందాస్ అథవాలే, ఉత్తరప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి రఘురాజ్ సింగ్ వీరాంజనేయులకు ఐకాన్ అవార్డును ప్రదానం చేశారు. సామాజిక సేవకు గుర్తింపుగా ఢిల్లీలోని బీసీ సంక్షేమ సంఘం ఐకాన్ అవార్డుకు జాస్తీని ఎంపిక చేసింది. గతంలో 2025, 2017లో ఉగాది పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నుంచి ఆయన అందుకున్నారు, జమ్మూకశ్మీర్ ప్రభుత్వం నుంచి దేశ్ రత్న అవార్డు స్వీకరించారు.

గంజాయి కేసులో వైసీపీ నాయకుడి అరెస్ట్

ఆరేళ్లుగా గంజాయి విక్రయాలు



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ యశోదరదేవి, ఎస్ఐలు

గుంటూరు కార్పొరేషన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): అతను ఓ వైసీపీ నాయకుడు. ఆ పార్టీలో పెద్ద నాయకుడిగా గ్రామంలో చలామని అవుతూ.. అధికారంలో ఉన్నప్పుడు గ్రామాన్ని శాసించాడు. అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తూ ఎక్సైజ్ శాఖ అధికారులకు దొరికిపోయాడు. పక్కా సమాచారంతో ఎక్సైజ్ శాఖ అధికారులు వలపన్ని నిందితుడిని అదుపులో తీసుకున్నారు. విచారణ నిమిత్తం అతని సొంత ఇంటికి తీసుకెళ్లగా ఇంటిలో మాజీ సీఎం జగన్, వైసీపీ నాయకులతో దిగిన ఫొటోలు కనిపించాయి. గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దేవరకొండ నాగేశ్వరరావుతో పాటు అతని బంధువుని ఎక్సైజ్ శాఖ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. నాగేశ్వరరావు గడిచిన ఆరేళ్లుగా వైసీపీలో పెద్ద నాయకుడిగా తిరుగుతున్నాడు. పార్టీని అడ్డుపెట్టుకొని పెద్ద ఎత్తున గంజాయి విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో గుంటూరు నుంచి వెంగళయపాలెం వెళ్లే రహదారిలో వల్లభ పాల డెయిరీ వద్ద ఎక్సైజ్ శాఖ టూ టౌన్ సీఐ యశోదర దేవి ఆధ్వర్యంలో ఎస్ఐలు తనిఖీలు చేపట్టారు. నిందితుడు దేవరకొండ నాగేశ్వరరావు, అతని బంధువైన కొండపల్లి ఓంకార్ గోపీ వద్ద 1.55 కేజీల గంజాయి దొరికింది. దీంతో వారిని అదుపులో తీసుకొని విచారించారు. కొన్ని సంవత్సరాలుగా వారు గంజాయి అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు బహిర్గతమైంది. నిందితులు ఇద్దరినీ చేసి, వారి నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనపరచుకున్నట్లు సీఐ తెలిపారు. ఎస్సైలు మూర్తి, మాధవి, సత్యనారాయణ, హనుమంతరావు సిబ్బంది పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	101, 109, 120
చికెన్ విత్ స్కిన్(కిలో)	194.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	205.00

నల్లమల జోన్

ఫుట్‌బాల్ విజేతగా బాపట్ల



క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు, కోచ్‌లు

గుంటూరు (తూర్పు), జూలై 11(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని పేరేచర్ల మైదానంలో జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలుర విభాగంలో రెండు రోజులుగా జరుగుతున్న నల్లమల జోన్ ఫుట్‌బాల్ పోటీలు శనివారంతో ముగి సాయి. గుంటూరు, పల్నా డు, బాపట్ల, ప్రకాశం జిల్లాల జట్లు తలపడ్డాయి. ఫైనల్‌లో గుంటూరు జిల్లా జట్టుపై 3-2 తేడాతో బాపట్ల జట్టు విజయం సాధించింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుమ్మర క్రాంతికుమార్, దుర్గా మోహన్ మాట్లాడుతూ విజేతగా నిలిచిన జట్టు ఈ నెల 12 నుంచి రాజమండ్రిలో జరిగే స్టేట్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటుందని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, సర్టిఫికెట్స్ అందజేశారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను **జూలై 23, 2025**న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదోని	
068762008225	ఎమ్ జె రవీంద్ర
068762010745	ఎమ్ రాజేంద్ర
068762019119	ఎమ్ ఫరీద్ అహ్మద్
శాఖ పేరు: అమలాపురం	
044162010122	గుడవల్లి నాగేంద్ర
శాఖ పేరు: బాపులపాడు - హనుమాన్ జంక్షన్	
412862002742	దనికొండ దుర్గారావు
శాఖ పేరు: చిత్తూరు	
116662008084	జయ పాల్
శాఖ పేరు: కడప	
067462014268	చైతన్య పోతనబోయిన
067462014286	రాజగొల్ల శ్రీనివాసులు
శాఖ పేరు: దమ్మపురు - గాజులదిన్నె	
424962001087	షేక్ ఉష
శాఖ పేరు: డోన్	
794962000422	దాకలి రామాంజనేయులు
శాఖ పేరు: గాజువాక	
110862005409	రంజిత్ కుమార్ చలసాని
శాఖ పేరు: గుంతకల్	
067162015171	కె నంద్యగోపాల్
శాఖ పేరు: జగ్గయ్యపేట	
179762006079	అనురాధ పెండ్యాల
శాఖ పేరు: జొల్లకల్లు	
307462000980	నన్నెపోగు సురేంద్రబాబు
శాఖ పేరు: కదిరి	
395462004263	బోనాల మొహమ్మద్ కలీద్
395462003399	వడిత్య నాగరాజు నాయక్
శాఖ పేరు: కల్వారి	
306962000562	దిన్న ప్రసన్న
శాఖ పేరు: కనిగిరి	
069862018015	తమ్మినేని బాస్కర్ రెడ్డి
069862017489	కొర లక్ష్మి
శాఖ పేరు: కరివేన	
752462000480	దాకలి వెంకటరమణ
752462001228	దాకలి పెద్దయ్య
752462000963	బనాల బ్రహ్మయ్య
శాఖ పేరు: మాచర్ల- ఆంధ్రప్రదేశ్	
377062004290	ప్రణయ్ చింతమళ్ల
శాఖ పేరు: మార్కాపురం	
395162000902	తుంపేటి శంకర్
శాఖ పేరు: నాయుడుపేట	
069462011307	లక్ష్మి నవీన
శాఖ పేరు: నందలూర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
177562000839	గొర శ్రీనివాసులు
శాఖ పేరు: నంద్యాల	
068862014426	బుగ్గ సురేష్
068862014900	దుక్కా సురేంద్ర
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004575	బట్నా గంగా గణేష్
400262003942	లెక్కల హరి బాబు
400262004860	అల్లు శంకర్‌రావ్
శాఖ పేరు: నూజివీడు	
198262005502	పిన్నిబోయిన రంగారావ్
శాఖ పేరు: పలాస	
069962011340	జై భగవతి
శాఖ పేరు: పార్వతీపురం	
070162017038	బంగారు మధుసూదన్ రావ్
శాఖ పేరు: పెద్ద టేకూర్	
285762000841	అడ్డకల సుంకులమ్మ
285762001027	కున్నూరు జయచంద్రుడు
శాఖ పేరు: పిఠాపురం	
067862017090	దుర్గాప్రసాద్ అనపర్తి
శాఖ పేరు: పోరంకి	
236862001926	బొడపాటి కృష్ణ భరత్
శాఖ పేరు: ప్రొద్దుటూర్	
067562012573	నాగిపోగు వినోద్
067562013142	దవ్వా వెంకట సుబ్బారెడ్డి
శాఖ పేరు: పుట్టపర్తి	
130662008045	దాకల రాజు
శాఖ పేరు: పుత్తూరు- ఆంధ్రప్రదేశ్	
200462006100	పి విద్యాసాగర్
200462005735	కె శివ కుమార్
శాఖ పేరు: రైల్వే కోడూర్	
430662002653	కంచిరాజు నాగార్జున
శాఖ పేరు: రాజంపేట్	
067662009660	ఒబిలి హేమ కుమార్
శాఖ పేరు: రామచంద్రాపురం	
048362013186	గూడూరు రవి శంకర్
048362013207	గూడూరు రవి శంకర్
048362015642	చిన్నం మంగాదేవి
శాఖ పేరు: రణస్థలం	
744062001249	కొనేటి లక్ష్మీనారాయణ
744062000907	శిరమణ సురేష్
శాఖ పేరు: రాజోల్	
202462005137	కంచి ఆదిలక్ష్మి
శాఖ పేరు: రేపల్లె	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
400162004353	రామ్‌బాబు గుర్రం
శాఖ పేరు: తాడేపల్లిగూడెం	
253062001872	వట్టి శేఖర్
253062001873	వట్టి శేఖర్
శాఖ పేరు: తాటిపల్లి	
284762000869	జలకర్ర శ్రీ రామ గోవింద కుమార్
శాఖ పేరు: వినుకొండ	
395062000785	మము వెంకటేశ్వర్లు
శాఖ పేరు: విశాఖపట్నం- అక్కయ్యపాలెం	
241162001002	రీతడ ధనశేఖర్
శాఖ పేరు: విజయనగరం	
070262006470	బొయాన తిరుమలరావ్
శాఖ పేరు: వొమ్మంగి	
307262002600	రమేష్ దేవర
307262001458	గడిదల నాని
శాఖ పేరు: యర్రగుంట్ల	
131062006514	జిల్లే రవి
131062006994	బొయిన చిన్నతిరుపత్తయ్య
శాఖ పేరు: బెంగళూరు- కార్తీక్ నగర్	
543062000047	కొండూరు సతీష్‌కుమార్ రాజు
శాఖ పేరు: బెంగళూరు- వైట్‌ఫీల్డ్ హోప్ ఫామ్	
218162002783	నవ్వు అరుణ్
శాఖ పేరు: బెర్హంపూర్- గోసానినుగాన	
439562000772	రాఫ్లే శ్రీకాంత్ కుమార్
శాఖ పేరు: గద్వాల్	
092062014524	గబ్బు చిన్న దొలు
092062015982	మహెబూబ్ ముల్ల
శాఖ పేరు: హైదరాబాద్- గచ్చిబౌలి ఫైనాన్షియల్ జిల్లా	
180462009121	జి చిన్న ఈరన్న
శాఖ పేరు: హైదరాబాద్- రాజేంద్రనగర్-II	
499962000078	నిషాల వెంకట కాశీ విశ్వనాథ్
శాఖ పేరు: హైదరాబాద్- డా.ఎ.ఎస్.రావ్ నగర్	
024462008030	వేమసీధు భవాని
శాఖ పేరు: హైదరాబాద్- మియాపూర్	
111262003576	కరణం మదన్ మోహన్
శాఖ పేరు: సిద్దిపేట	
069162014676	సోమ రాగుల
069162020617	ఉప్పేరపల్లి రాజు
069162023454	వల్లప్ప మౌనిక
శాఖ పేరు: సిల్‌చార్	
061962007516	కంచర్ల కిరణ్ కుమారి

తేది: 12.07.2025
ప్రదేశము: అనకాపల్లి, అనంతపురం, అన్నమయ్య, బాపట్ల, చిత్తూర్, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, వై.యస్.ఆర్, ఆంధ్ర, Cckunts, గద్వాల్, మహబూబ్‌నగర్, మెదక్, సిద్దిపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు నం.1) M/s. కృష్ణ కాటన్ ఇండస్ట్రీస్, 209/ఏ12, ఎన్ఆర్‌టి రోడ్, కాపూరు, లింగంగుంట, కాపూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522611. నం.2) శ్రీ పాటూరి కృష్ణ, తండ్రి శ్రీ చెంచు రామారావు, 7-92, కాపూరు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522611 మరియు శ్రీ పాటూరి కృష్ణ, తండ్రి శ్రీ చెంచు రామారావు, 11-12-6, సన్నిధి ఫంక్షన్ హాల్ వెనుక, రామిరెడ్డి పేట, నరసరావు పేట, ఆంధ్రప్రదేశ్-522601. నం.3) శ్రీమతి పాటూరి స్వేత, భర్త శ్రీ పాటూరి కృష్ణ, 11-12-6, సన్నిధి ఫంక్షన్ హాల్ వెనుక, రామిరెడ్డి పేట, నరసరావు పేట, ఆంధ్రప్రదేశ్-522601. నం.4) శ్రీ పాటూరి చెంచు రామారావు, తండ్రి శ్రీ అంకమ్మ, 11-12-6, రామిరెడ్డిపేట నరసరావు పేట, ఆంధ్రప్రదేశ్-522601. నం.5) M/s నిహారిక సీ ఫుడ్స్, 11-12-32, రామిరెడ్డిపేట, ఓల్డ్ హెడ్ పోస్టాఫీస్ సమీపాన, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522601. నం.6) శ్రీ కొనికినేని రంగనాథ్, తండ్రి శ్రీ కొనికినేని పూర్ణచంద్రరావు, 11-12-32, రామిరెడ్డిపేట, వార్డు నం.9, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522601 మరియు శ్రీ కొనికినేని రంగనాథ్,తండ్రి కొనికినేని పూర్ణచంద్రరావు,1-5-21/7, వివేకానందనగర్, హబ్సిగూడ, సికింద్రాబాద్, హైదరాబాద్ -500 007. నం.7) శ్రీమతి కొనికినేని ప్రవంతి, భర్త శ్రీ కొనికినేని రంగనాథ్, 11-12-32, రామిరెడ్డిపేట, వార్డునం.9, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522601. నం.8) శ్రీ నిఖిల్ మెరైన్స్, 11-12-6, రామిరెడ్డిపేట, ఆంధ్రాబ్యాంక్ వీధి సమీపాన, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్ -522601. నం.9) శ్రీ జాగర్లమూడి వసంతరావు, తండ్రి శ్రీ సింగయ్య, 9-29, గురువాయపాలెం, ఇల్లమంద, గుంటూరు ఆంధ్రప్రదేశ్-522611. నం.10)శ్రీ వాసిరెడ్డి శివాజీ, తండ్రి శ్రీ వాసిరెడ్డి గంగయ్య, 11-17-28ఎ, రామిరెడ్డిపేట, నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్-522 601. నం.11) శ్రీ మదాల బసవపూర్ణమ్మ, భర్త శ్రీ మదాల వెంకటేశ్వర్లు, 3-11,మెయిన్ రోడ్ గోవాద, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా ,ఆంధ్రప్రదేశ్-523201.నం.12) శ్రీ వాసిరెడ్డి గంగయ్య, తండ్రి శ్రీ వాసిరెడ్డి రామయ్య, డి.నం.5-6,అందుకూరు, క్రోసూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522 410 వారి నుండి 04.06.2025 నాటికి రూ.20,44,78,878/- (రూపాయలు ఇరవై కోట్ల నలభై నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) మరియు 05.06.2025 నుండి చార్జీ చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయి మరియు పైవాటికి అదనంగా రుణగ్రహీత/హామీదారులు CUB OSL Special No.(i) 501812080053221, మరియు (ii) 501812080059323 ద్వారా క్రెడిట్ సదుపాయాలను పొందారు. 04.06.2025 నాటికి బకాయి రూపాయలు 4,48,31,658 (రూపాయలు నాలుగు కోట్ల నలభై ఎనిమిది లక్షల ముప్పై ఒక వేల ఆరు వందల యాభై ఎనిమిది మాత్రమే) మరియు 05.06.2025 నుండి చార్జీ చేయబడు తదుపరి వడ్డీ రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.ఈ బకాయిల నిమిత్తం అదనపు విక్రయ ప్రొసీడ్స్ సర్దుబాటు చేయబడివి.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తులు

షెడ్యూలు - సి : (శ్రీ పాటూరి కృష్ణ, తండ్రి శ్రీ చెంచురామారావు యజమానిగా గల ఆస్తి)
రావిపాడు గ్రామ పంచాయతీ డి.నం.175/బి, నరసరావుపేట మండలం, నరసరావుపేట ఎస్.ఆర్.డి., నరసరావుపేట ఆర్.డి లోగల ఎ.0-10సెంట్లు= 484 చ.గజాలు = 406.56 చ.మీటర్ల ఇంటి స్థలం. సరిహద్దులు: తూర్పు: ఎర్రన్నపల్లి అంతయ్య 30, దక్షిణం: ఎర్రన్నపల్లి సారయ్య 145-2, పశ్చిమం: రోడ్‌నం.30, ఉత్తరం: పూదోట జోజయ్య 145-2.

రిజర్వు ధర రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-డి: (శ్రీ పాటూరి కృష్ణ, తండ్రి శ్రీ చెంచు రామారావుకు చెందిన ఆస్తి)
నరసరావు పేట ఆర్‌డి, చిలకలూరి పేట ఎస్ఆర్‌డి, మండల పరిధులు, యడవల్లి గ్రామపంచాయితీ పరిధులు, యడవల్లి గ్రామ డి.నం.193/1, ప్లాట్ నం.392 లో గల 266-66 చ.గజాలు = 224 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఇంటి స్థలం. సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్ 40, దక్షిణం: పార్థసారథి నగర్‌లో ప్లాట్ నం.393- 60, పశ్చిమం: పార్థసారథి నగర్‌లో ప్లాట్ నం.397- 40. ఉత్తరం: పార్థసారథి నగర్‌లో ప్లాట్ నం.391- 60

రిజర్వు ధర : రూ. 2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-ఎఫ్: (శ్రీ పాటూరి కృష్ణ తండ్రి శ్రీ చెంచు రామారావుకు చెందిన ఆస్తి)
నరసరావు పేట ఆర్‌డి, నరసరావు పేట ఎస్ఆర్‌డి, నరసరావు పేట మండలం, రావిపాడు గ్రామపంచాయితీ డి.నం.178సి, డోర్ నం.4-191 వద్ద గల ఆర్‌సిసి దాబా ఇంటి వంటి దానిపై కట్టడాలు మరియు ఎ.0-04 1/2 సెంట్లు = 205-7 చ.గజాలు =171-98 చ.మీటర్లు విస్తీర్ణంలో నివాస స్థలం. సరిహద్దులు: తూర్పు: బజార్, దక్షిణం: పూదోట సునీల్ ఆస్తి, పశ్చిమం: ఎగ్జిక్యూటంట్స్ ఆస్తి, ఉత్తరం: మేడబలిమి పాల్ రాజు ఆస్తి.

రిజర్వు ధర రూ. 25,00,000/- (రూపాయలు ఇరవై ఐదు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-జి (శ్రీ పాటూరి కృష్ణ తండ్రి శ్రీ చెంచు రామారావుకు చెందిన ఆస్తి)
నరసరావు పేట ఆర్‌డి, నరసరావు పేట ఎస్ఆర్‌డి, నరసరావు పేట మండలం, రావిపాడు గ్రామపంచాయతీ డి.నం.178సి, డోర్ నం.4-191 వద్ద గల ఆర్‌సిసి దాబా ఇంటి వంటి దానిపై కట్టడాలు మరియు ఎ.0-06 1/2 సెంట్లు =314 చ.గజాలు =263 చ.మీటర్లు విస్తీర్ణంలో స్థలం. సరిహద్దులు: తూర్పు: దరఖాస్తుదారుని స్థలం, దక్షిణం: పూదోట సునీల్ ఆస్తి, పశ్చిమం: రోడ్, ఉత్తరం: మేడబలిమి పాల్ రాజు ఆస్తి.

రిజర్వు ధర : రూ. 22,00,000/- (రూపాయలు ఇరవై రెండు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-ఎల్: (శ్రీ పాటూరి కృష్ణ తండ్రి శ్రీ చెంచు రామారావుకు చెందిన ఆస్తి)
నరసరావు పేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్, చిలకలూరి పేట మండలం, చిలకలూరి పేట మునిసిపల్ ఏరియా బ్లాక్ నం.10, పురుషోత్తం పట్నం గ్రామ డి.నం.37/4, 37/5, డోర్ నం.10-1 (ఇంటి సమీపాన) వద్ద గల 580.75 చ.గజాలు = 5226.75 చ.అ.లు విస్తీర్ణం కలిగిన నివాస స్థలం. సరిహద్దులు: తూర్పు: పెంటల అచ్చమ్మ స్థలం 103, దక్షిణం: బుదాటి రమేష్ స్థలం-50, పశ్చిమం: 25 వెడల్పు బజార్ 103, ఉత్తరం: పల్లప్ప వెంకటరావు స్థలం-50

రిజర్వు ధర : రూ. 18,00,000/- (రూపాయలు పద్దెనిమిది లక్షలు మాత్రమే)

షెడ్యూలు :ఎజ: (శ్రీ వాసిరెడ్డి గంగయ్య, తండ్రి శ్రీ వాసిరెడ్డి రామయ్యకు చెందిన ఆస్తి)
ప్రస్తుత అసెస్‌మెంట్ నం.1024006113, పాత అసెస్‌మెంట్ నం.5332, బ్లాక్ నం.1/10, డి.నం.11-17-28/ఎ, టిఎస్. నం. 762/1,ఎ.10.35 సెంట్ల విస్తీర్ణం, పాత సర్వే డి.నం.429, న్యూ వార్డు నం.11, పాత వార్డు నం.4, నరసరావుపేట, రామిరెడ్డిపేట ఏరియా,నరసరావుపేట మున్సిపల్ పరిధులు, నరసరావుపేట ఎస్.ఆర్.డి.నరసరావుపేట ఆర్.డి., గుంటూరు జిల్లాలోగల 168.40 చ.గజాలు అనగా 1515.60.చ.అ విస్తీర్ణ నివాస స్థలం. సరిహద్దులు :తూర్పు: అన్నంరాజు చెంచు సుబ్బారావు ఉమ్మడి గోడతో 35-8. దక్షిణం: సొంత ప్రహరీగోడ మరియు రాజశేఖరుని హనుమంతరావు ఆస్తి 43-8, పశ్చిమం: మున్సిపల్ రోడ్ 33-8, ఉత్తరం: సొంత ప్రహరీ గోడ మరియు పొలదుగు శాంతమ్మ ఆస్తి 43-10.

రిజర్వు ధర : రూ. 40,00,000/- (రూపాయలు నలభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది	ప్రదేశం
31-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట శాఖ, 9-7-47, బ్యాంక్ స్ట్రీట్, అరండల్ పేట, నరసరావుపేట-522 601 ఫోన్ నం.08647-221777, సెల్ నం.9393824509

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట శాఖ, 9-7-47, బ్యాంక్ స్ట్రీట్, అరండల్ పేట, నరసరావుపేట-522 601 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా ఆలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08647-221777, సెల్ నం.9393824509 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికి అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి బదలాయింపు కొరకు చెల్లించవలసిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు), టిడిఎస్, జిఎస్‌టి గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 10.07.2025 అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

శాకాంబరి అలంకారం



సత్తెనపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని శాకాంబరి దేవిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

శాకాంబరిదేవి అలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి

సంక్షిప్తం...

● అచ్చంపేట, జూలై 11(ఆంధ్రజ్యోతి): కోనూరు గ్రామంలో పాడిరైతులకు 50శాతం సబ్సిడీతో పశుదాణాను అందించినట్టు వెటర్నరీ అధికారి సువర్ణకుమారి శుక్రవారం తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం పాల్గొన్నారు.

● బెల్లంకొండ: బెల్లంకొండలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు. అధిక లోడుతో వెళ్తున్న వాహనాలను ఆపి అపరాధరుసుం వసూలు చేశారు. తనిఖీల్లో సిబ్బంది షణ్ముక్, ఎల్ వెంకటేశ్వరరావు, రాజేష్ పాల్గొన్నారు.

● రెంటచింతల: మండలంలో అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన లబ్ధిదారుల జాబితాను ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఉంచినట్లు ఏవో కట్టాలక్ష్మారెడ్డి, ఎంపీఈవో రాంబాబునాయక్‌లు చెప్పారు. జాబితాలో పేరు లేనివారు రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించాలన్నారు.

● మాచర్ల రూరల్: మండలంలోని ఏకోనాంపేటలో తాగునీటి బోరు ఏర్పాటుకు టీడీపీ నేతలు శుక్రవారం భూమి పూజచేశారు. టీడీపీ మండలనాయకుడు జి.శ్రీను పాల్గొన్నారు.

● కారంపూడి: కారంపూడి పంచాయతీ వాటర్ సప్లయి కాంట్రాక్ట్ ఉద్యోగి షేక్ ఖాసీం శుక్రవారం మృతిచెందారు. సర్పంచ్ సరస్వతిబాయి బాలునాయక్, పంచాయతీ సెక్రటరీ కసిన్యానాయక్, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులకు రూ.20వేల ఆర్థికసాయం అందించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు బి.శేషగిరి, కె.బాలకృష్ణ, మస్తాన్ జాని పాల్గొన్నారు.

● దుర్గి: దుర్గికి చెందిన బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావును బీజేపీ నేతలు పరామర్శించారు. శ్రీనివాసరావుపై కొందరు వ్యక్తులు దాడిచేసి గాయపరిచారు. శుక్రవారం బీజేపీ నేతలు శ్రీనివాసరావు పరామర్శించారు. దాడికి పాల్పడినవారిని శిక్షించాలని డిమాండ్ చేశారు.

● మాచవరం: వేమవరంలో వర్షాల కోసం యువకులు కప్ప తల్లిని వీధుల్లో ఊరేగించారు. ప్రజలు, రైతులు వర్షాలు సుభిక్షంగా పడాలంటూ ఇంటింటికి తిరుగుతూ కప్పతల్లికి జలాభిషేకం చేశారు.

● మండలంలోని కొత్తగణేషునిపాడు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1400 విలువైన స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన కాంద్రగుంట శ్రీనివాసరావు పాఠశాలలో ఉన్న 20మంది విద్యార్థులకు వీటిని అందజేశారు.

● మండలంలోని కొత్తగణేషునిపాడులో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదుచేసినట్టు ఎస్ఐ తిరుపతిరావు శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన వీరపనేని గంగప్రసాదు, అనీల్‌ను అదే గ్రామానికి చెందిన నంబుల సురేష్, సదాశివరావులు కొట్టారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

● మండలంలోని అన్ని గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే శిక్షార్హులవుతారని ఎస్ఐ తిరుమలరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి దీనిపై కార్యక్రమాలు నిర్వహిస్తామని, బహిరంగ ప్రదేశాల్లో బీడీ, సిగరెట్, ఖైనీ, గుట్కాలు, తినటంగాని, తాగటంగాని చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అమ్మేవారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

● సత్తెనపల్లి: సత్తెనపల్లి నుంచి అమరావతికి రాత్రి 9:30 గంటలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటుచేయాలని పెదకూరపాడుకు చెందిన రమేష్ డిపో మేనేజర్ విజయకుమార్‌ను కోరారు. శుక్రవారం నిర్వహించిన డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో వేల్పూరుకు చెందిన రవికుమార్ అచ్చంపేట నుంచి వేల్పూరు మొదటి బస్సు సర్వీసు తాళ్ళచెరువు నుంచి సత్తెనపల్లి వరకు ఫుల్‌గా ఉంటుందని, ఉదయం 5:20 గంటలకు అదనపు సర్వీసును ఏర్పాటుచేయాలని కోరారు. ఇంకా మరి కొందరు తమ సమస్యలను డిపో మేనేజర్‌కు వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దాచేపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): దాచేపల్లి నగర పంచాయతీలో శనివారం ఉదయం 8నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ భగవాన్ నాయక్ తెలిపారు.

● నకరికల్లు: విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈఈ గౌస్ తెలిపారు.

● దుర్గి: దుర్గి మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

● మాచర్లటౌన్: పట్టణంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ పట్టణ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు.

● కారంపూడి: కారంపూడి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9నుంచి మధ్యాహ్న 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిస్తున్నట్లు ఏఈ వీరాంజనేయులు తెలిపారు.

● గురజాలటౌన్: గురజాల పట్టణ, మండల పరిధిలో శనివారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ప్రసాద్ తెలిపారు.

● అచ్చంపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ జీ శివకోటిరెడ్డి తెలిపారు.

● క్రోసూరు: మండలంలోని నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్ కేంద్రాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ బసవరాజు తెలిపారు. క్రోసూరు, దొడ్లేరు, ఊటుకూరు, పీసపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని పీసపాడు, గుడిపాడు, గాదెవారిపాలెం, గరికపాడు గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

ఇంజనీరింగ్ వర్కర్ల ధర్నా

సత్తెనపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారం కోరుతూ మునిసిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్నవారు మాట్లాడుతూ జీవో నెం.38 ప్రకారం రూ.24,500 వేతనం చెల్లించాలని, మునిసిపల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమపథకాలు అమలు చేయాలన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేవరకు ఆందోళనలు చేస్తామన్నారు.

సంతకాల సేకరణ చేయాలి..

క్రోసూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): పొగాకు ఉత్పత్తుల వాడకానికి వ్యతిరేకంగా ఉన్నత పాఠశాలల విద్యార్థులు గ్రామాల్లో సంతకాల సేకరణ చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నాగవరం జడ్పీ హైస్కూల్‌లో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ నోట్ పుస్తకాల్లోని వెనుక పేజీల్లో తమ తల్లిదండ్రులు, స్థానికుల చేత పొగాకు ఉత్పత్తులు వాడబోమని సంతకాలు చేయించాలన్నారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం డేనియల్, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం

● ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
● ఎమ్మెల్యే యరపతినేని



ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం జమైందని ఎమ్మెల్యే యరపతినేనికి వివరిస్తున్న డి.భూలక్ష్మి

పిడుగురాళ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో ఇది మంచి ప్రభుత్వం అంటూ ప్రజలు కితాబిస్తున్నారని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పిడుగురాళ్ల మండలం కామేపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన పథకాలు, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటలు చెప్పడం కాదు.. చేసి చూపించేలా ప్రతి పథకాన్ని పారదర్శకంగా చంద్రబాబు అమలుచేస్తున్నారన్నారు. ఆగస్టు 15నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుచేయబోతున్నారని వివరించారు. పల్నాడు ప్రాంతంలో సాగర్ కాల్వల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.ఇక్కడి మెడికల్ కళాశాల గురించి మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు చేశాడని, కేవలం 28శాతమే వైసీపీ హయాంలో పూర్తైందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వున్నం నాగమల్లికార్జునరావు, గండికోట వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సర్పంచ్ శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులకు అండగా వుంటా

వ్యాపారులకు అండగా వుంటానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గత కొద్దిరోజులుగా పట్టణంలోని అన్ని వ్యాపారవర్గాలపై తూనికలు, కొలతల శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తుండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని పట్టణంలోని పలు వ్యాపార అసోసియేషన్‌లకు చెందిన సుమారు 100మందికి పైగా వ్యాపారులు శుక్రవారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకి గోడు వెళ్లబోసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే సదరు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దని, చిన్నచిన్న పొరపాట్లు వుంటే ఒకటిరెండుసార్లు చెప్పి చూడాలన్నారు. వ్యాపారులపై అక్రమకేసులు పెట్టడం సమంజసం కాదన్నారు. వ్యాపారులకు తాను అండగావుంటానని వారికి భరోసా ఇచ్చారు.

ఏడాది పాలనలో ప్రభుత్వంపై పెరిగిన నమ్మకం

● ఎమ్మెల్యే ప్రవీణ్

అమరావతి, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో గత ఏడాదిపాలనలో కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలలో నమ్మకం కలిగిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని జూపూడిలో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం పనితీరును గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రజలలో ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన రావడంతో హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వపాలనలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు, నియోజకవర్గంలో సుమారు రూ.90కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశామన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వపథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



అమరావతి: జూపూడిలో కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్

కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

పెదకూరపాడు, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య అన్నారు. పెదకూరపాడు, అబ్బరాజుపాలెం గ్రామాల్లో సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల గురించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబూరావు, సర్పంచ్ జి.రాజు, టీడీపీ మండల నేతలు వి.అప్పారావు, జి.లీలావతి, షేక్‌ముంతాజ్, ఎం.వెంకట సత్యానారాయణ, డాక్టర్ గుడిపూడి చినరాజు, అంద్ర ప్రసాదు, షేక్ మిలటరీ మౌలాలి, షేక్ అబ్దుల్లా, గంగినేని చిన్న, కావూరి సుజాత, సరిపూడి కృష్ణకుమారి, పాటిబండ్ల యోహాన్, కొండవీటి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



కారంపూడి: ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుపరిపాలన సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 30, 31 వార్డుల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వృద్ధులను పెన్షన్ అందుతుందా.. ఆరోగ్యం ఎలా ఉందంటూ పలకరించారు. వార్డుల్లో సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, క్లస్టర్ ఇన్‌చార్జి సయ్యద్ అన్వర్, బూత్ ఇన్‌చార్జి బాబు, అక్కిరెడ్డి, సుభాని, బండ్ల శ్రీను, బ్రహ్మం, జల్లెల కొండలు, మాచర్ల వాసు, కె.దానం, వెంకటనరసమ్మ, సీహెచ్ భూషమ్మ, పాముల ఆశీర్వాదం దానమ్మ, వేముల మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

కారంపూడి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మండలంలోని గాదెవారిపల్లెలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు - ఇం టింటికి టీడీపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజలకు అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, కటికల బాలకృష్ణ, చప్పిడి రాము, డి.నాగిరెడ్డి, బ్రహ్మారెడ్డి, నరసింహారెడ్డి, తండా మస్తాన్‌జానీ,బి.హరికృష్ణ, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శెట్టి హనుమంతురావు, జనసేన నియోజకవర్గ కన్వీనర్ బి.రామాంజినేయులు, సత్యం, లింగాల శ్రీనివాసరావు, కె.నాగలక్ష్మిరెడ్డి, ఉప ఎం పీపీ జి.పూర్ణయ్య, జి.నాగేశ్వరరావు, తుపాకుల చి నరత్తయ్య, బొల్నేడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏడాదిలోనే 70 శాతం హామీల అమలు

రెంటచింతల, జూలై 11(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికాలంలోనే 70శాతానికి పైగా హామీలు అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులారెడ్డి అన్నారు. మండలంలోని రెంటాల గ్రామ ఎస్సీ కాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు.. ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలిరోజే పింఛను మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచారని గుర్తు చేశారు. ఇంటిలో చదివే పిల్లలందరికీ తల్లికి వందనం అమలు చేశామన్నారు. రెంటచింతల గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్ టీచర్లు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.మోహన్, టీడీపీ రాష్ట్ర గిరిజనసంఘ అధ్యక్షుడు ఎం. ధారునాయక్, శ్రీనివాసరావు, బి.రామకృష్ణ, వి. కృ ష్ణారెడ్డి, కె.అంజి, కోటిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.



రెంటచింతల: శిల్పారామం చైర్మన్ చేర్రెడ్డి మంజులారెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ నేతలు

● కారంపూడి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కారంపూడి పట్టణంలోని 281వ బూత్‌లో టీడీపీ నేతలు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ కారంపూడి పట్టణ మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, బూత్ ఇన్‌చార్జి సాగినబోయిన నాగరాజు, తోకల శ్రీనివాసరావు, నాగేటి పుల్లయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 14.65 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 4,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం 4వేల క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

మొగల్ జానీ, సమీర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

అమరావతి, జూలై 11(ఆంధ్రజ్యోతి): దొడ్లేరు గ్రామీణ బ్యాంక్‌లో గల్లంతైన బంగారం బాధిత రైతులకు న్యాయం చేయాలని పోరాడుతున్న సీపీఎం నాయకులు హనుమంతరావుపై దాడి చేసిన క్రోసూరు మండల టీడీపీ నాయకుడు మొగల్ జానీ, సమీర్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని అమరావతి సీపీఎం నాయకులు బి.సూరిబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవ తీసుకుని బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

ప్రజా సమస్యలపై పోరాటానికి ప్రజలను అప్రమత్తం చేయాలి

అమరావతి, జూలై 11(ఆంధ్రజ్యోతి) సీపీఐ ప్రజాసమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలలో ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని అరసం రాష్ట్ర కార్యదర్శి కొమ్మాలపాటి శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పెదకూరపాడు నియోజకవర్గ కమిటీ సమావేశంలో శరత్‌చంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో బి రామకృష్ణ, ఎం శ్రీనివాసరావు, చెన్నకేశవరావు, పి.నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

● తహసీల్దార్ కే పుల్లారావు

నకరికల్లు, జూలై 11(ఆంధ్రజ్యోతి): నకరికల్లు వంగా వెంకటరెడ్డి జడ్పీ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరు సంతృప్తికరంగా ఉందని తహసీల్దార్ కే పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన నకరికల్లు జెడ్పీ హైస్కూల్‌లో పథకం అమలు తీరును ఆయన తనిఖీ చేశారు. గురువారం కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు అన్నం బాగా లేదని ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే. దీంతో శుక్రవారం తహసీల్దార్ తనిఖీ చేశారు. తహసీల్దార్ పుల్లారావు అక్కడే భోజనం చేశారు. పొరపాట్లు దొర్లకుండా ప్రతి రోజు ఈ పథకం సక్రమంగా అమలుచేయాలని హెచ్‌ఎం జాలాది శ్రీనివాసరావును ఆదేశించారు.

వాడ బలిజ బీసీ-ఏ సర్టిఫికెట్లను జారీ చేయాలి

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి

నకరికల్లు, జూలై 11(ఆంధ్రజ్యోతి): వాడ బలిజలకు కుంకలగుంట, చేజర్ల గ్రామాల్లో 2013 వరకు జారీ చేసిన విధంగా బీసీ-ఏ కేటగిరి కింద సర్టిఫికెట్లు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి కోరారు. ఈ మేరకు శుక్రవారం బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణను కలసి సచివాలయంలో బాజీచౌదరి వినతి పత్రం అందజేశారు. 2013 వరకు వాడ బలిజగా ఉన్న ఆ సామాజిక వర్గాన్ని రాజకీయ కారణాలతో అప్పటి కాంగ్రెస్ నేతలు ఆ సర్టిఫికెట్లను జారీ చేయకుండా నిలిపి వేశారని వివరించారు. ఈ విషయంలో కలెక్టర్ పీ అరుణ్‌బాబుకు వాడ బలిజ సర్టిఫికెట్ల జారీకి తగు సూచనలు జారీ చేయాలని కోరారు. ఈ సర్టిఫికెట్లు జారీ చేయని కారణంగా కుంకలగుంట, చేజర్లలోని ఆ సామాజిక వర్గ విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉందన్నారు. ఈ సామాజికవర్గానికి తగు న్యాయం చేయాలని బాజీ చౌదరి కోరారు.

కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ సూరజ్ ధనుంజయ్ గనోరే

గురజాలటౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పదో అదనపు జిల్లా కోర్టు భవన నిర్మాణం కోసం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ప్రాంగణంలోని 81 సెంట్ల భూమిని కేటాయించాలని గుంటూరు ప్రిన్సిపాల్ జడ్జి కోరారు. ఈ మేరకు శుక్రవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే సదరు స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ వైవీబీ కుటుంబరాజు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, సర్వేయర్ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

ఫ్లోరోసిస్ పరీక్షలు చేయాలి

● జిల్లా కన్సల్టెంట్ ఎన్సీడీ డాక్టర్ గిరిధర్

రాజుపాలెం, జూలై 11(ఆంధ్రజ్యోతి): 6 నుండి 16 సంవత్సరాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులందరికీ ఫ్లోరోసిస్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కన్సల్టెంట్ ఎన్సీడీ డాక్టర్ గిరిధర్ కోరారు. శుక్రవారం మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఉన్న పీహెచ్‌సీలో కమ్యూనిటీ హెల్త్ అధికారులకు ఫ్లోరోసిస్ వ్యాధి సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ రవితేజనాయక్, కమ్యూనిటీ హెల్త్ అధికారి వసంతరావు, అలేఖ్య, లక్ష్మీదుర్గ, శివమాధవి, ప్రియదర్శిని, హన్న కుమారి జ్యోస్నా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ వార్డు నేతలు

13వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు

సత్తెనపల్లి, జూలై 11(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 13వ వార్డులో 49, 50 బూత్‌లలో ఆ వార్డు టీడీపీ నేతలు శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పోట్ల స్రవంతి, చుక్కపల్లి శ్రీనివాసరావు, అంచా మోహన్‌కృష్ణ, జీ శ్రీనివాసరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.



రైతులతో కలిసి డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జూలకంటి

రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

● ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, జూలై 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర చరిత్రలో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత టీడీపీకే దక్కుతుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దుర్తి మండలం బోదలవీడు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన రైతులకు సబ్సిడీపై అందిస్తున్న డ్రోన్ల అందజేత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాంప్రదాయ వ్యవసాయానికి నూతన సాంకేతికతను కలిపి మంచి ఉత్పత్తులు సాధించేందుకు డ్రోన్లు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రైతులు కూడా ఆధునాతన సాంకేతికతను అందిపుచ్చుకొని వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలన్నారు. వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యాన రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెంకటేశ్వర గ్రూపుకు రూ.10లక్షల విలువైన డ్రోన్‌ను 80శాతం సబ్సిడీపై అందించారు. సబ్సిడీపై కంది విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ జగదీశ్వరరెడ్డి, ఏవో బాలాజీ గంగాధరరావు, ఏఈవోలు మార్కొండేయులు, అభిషిక్తవర్మ, జీడీసీసీబీ మాచర్ల శాఖ మేనేజర్ బి.చంద్రశేఖర్, ప్రతాప్, పంగులూరి పుల్లయ్య, సర్పంచ్ ధర్మవరపు శ్రీనివాసరావు, మందలపు రామకృష్ణ, సాధనాల శ్రీరామ్మూర్తి, గుండు కృష్ణమూర్తి, రామాంజిరెడ్డి, రాజబోయిన మధు, వజ్రం నాయక్, గుజ్జుల పాపిరెడ్డి, అక్కిరెడ్డి, కోటిరెడ్డి, మేడికొండ మల్లికార్జున, మందలపు పిచ్చయ్య, సాధనాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



ఆర్టీసీ డిపో వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు

పిడుగురాళ్ల, జూలై 11(ఆంధ్రజ్యోతి): ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక డిపోలో ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులు నిర్వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ సభ్యుడు శివరాత్రి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షుడు కె శ్రీనివాసరావు, సెక్రటరీ వరప్రసాద్, డిపో కార్యదర్శి బంగారు శ్రీనివాసరావు తదితరులు హాజరై యూనియన్ జెండా ఆవిష్కరించి సేవలను గుర్తుచేశారు.

రోడ్లను పరిశీలించిన పంచాయతీ రాజ్ డీఈ



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ డీఈ వాణీనాథ్

పెదకూరపాడు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని బుచ్చయ్యపాలెంలో రూ 35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, గ్రావెల్ రోడ్లను పంచాయతీ రాజ్ డీఈ వాణీనాథ్ పరిశీలించారు. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ రూ 35లక్షల జడ్పీ నిధులను పొలాలకు వెళ్ళే గ్రావెల్ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించారు. రోడ్ల నిర్మాణపనులను పరిశీలించిన డీఈ సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ ఏఈ డీ రమేష్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు వీ త్రిలోక్‌రెడ్డి, పీ సుష్మ ఉన్నారు.

మహిళలపై గౌరవం లేని జగన్ రెడ్డి

● టీడీపీ నాయకుల విమర్శ

క్రోసూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మహిళల పట్ల ఏమాత్రం గౌరవం లేదని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్‌లు కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మొగల్ జాన్ విమర్శించారు. శుక్రవారం క్రోసూరులో వారు విలేకరులతో మాట్లాడారు. మహిళలను వైసీపీకి చెందిన వారు ఎంతగా అవమానిస్తే అంత పైశాచిక ఆనందాన్ని జగన్ రెడ్డి పొందుతారన్నారు. తమ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి కొవ్వూరు మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నీచమైన దుర్భాషలాడినప్పటికీ జగన్‌రెడ్డి వారించకపోవటం సిగ్గు చేటన్నారు. గతంలో వారి పార్టీకే చెందిన ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మహిళలను అవహేళన చేస్తూ దుర్భాషలాడిన విషయాన్ని వారు గుర్తు చేశారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా తన సొంత చెల్లి, తల్లిపైనే గౌరవం లేదన్నారు. అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని వల్లభనేని వంశీ, కొడాలి నాని అసభ్యకరంగా మాట్లాడినప్పుడు జగన్‌రెడ్డి నవ్వుతూ ఆనందించిన సంఘటనను గుర్తు చేశారు. టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు దుద్దుల యోహాన్, మాజీ ఎంపీపీ అనుముల వెంకటరామిరెడ్డి, అనుమాల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం

పిడుగురాళ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ల లైమ్‌సిటీ ఆఫ్ రోటరీక్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైంది. క్లబ్ అధ్యక్షుడిగా కోట రమేష్‌బాబు, కార్యదర్శిగా పచ్చిపులుసు పాపయ్యగుప్తా, కోశాదికారిగా ఊటుకూరి గురునాథం ఎంపికయ్యారు. రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కేఎస్‌ఆర్‌కే ప్రసాద్, డిస్ట్రిక్ట్ అవార్డు చైర్మన్ డాక్టర్ పంగులూరి విష్ణుబాబు, అసిస్టెంట్ గవర్నర్ జుజ్జూరి మురళీలు మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.

భార్యాభర్తలపై కేసు నమోదు

రెంటచింతల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): అప్పు ఇచ్చిన వ్యక్తిపై దౌర్జన్యం, దుర్భాషలాడిన భార్యాభర్తలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సీహెచ్ నాగార్జున తెలిపారు. కండె శ్రీనివాసులు నుంచి రూ.7లక్షల నగదును మణిగండ్ల రమాదేవి, ఆమె భర్త సుబ్బారావులు అప్పుగా తీసుకున్నారు. అప్పు చెల్లించాలని శ్రీనివాసులు కోరగా భార్యాభర్తలు శనివారం గొడవకు దిగారు. శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగార్జున చెప్పారు.

ఆంధ్రాప్యారిస్‌లో బోటు షికారు

● నిజాంపట్నం కాల్వలో ఏర్పాటుకు సన్నాహాలు
● సాధ్యాసాధ్యాలను పరిశీలించిన ఏపీ టూరిజం అధికారులు
● మంత్రి మనోహర్ ఆలోచనలకు పదేళ్ల తర్వాత కార్యరూపం
● ఇది సాకారమైతే తెనాలికి కొత్త అందాలు

తెనాలి, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రాప్యారిస్ అన్న పేరుకు మరింత సార్ధకత చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకు తగ్గట్లుగా తెనాలిని బోటు షికారు, గ్లాస్ బ్రిడ్జిపై నడకతో పాటు.. చిన్నారుల కోసం పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఎట్టకేలకు ఒక అడుగు ముందుకు పడింది. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా ఉన్న సమయంలోనే తెనాలిలో మూడు కాల్వ కట్టలను సుందరీకరించి, బోటు షికారు ఏర్పాటు చేయాలని ఆలోచించారు. అయితే అప్పట్లో అది ఆచరణకు నోచుకోలేదు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మనోహర్ దీనిపై దృష్టి పెట్టారు. ఇటీవల టూరిజం, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో దీనిపై చర్చ జరిపారు. ఆయన ఆలోచనలో భాగంగానే శుక్రవారం పర్యాటక శాఖ ప్రత్యేక బృందం తెనాలి, దుగ్గిరాలలో కాల్వలను పరిశీలించింది. తెనాలి పట్టణం నడిబొడ్డు నుంచి ప్యారిస్ తరహాలో మూడు కాల్వలు ప్రవహిస్తుండటంతో ఆంధ్రా ప్యారిస్‌గా పేరు వచ్చిన సంగతి తెలిసిందే. ఎల్లప్పుడూ నీటి ప్రవాహంతో కళకళలాడే కాల్వలతో పాటు పచ్చందాలను తీర్చిదిద్దగల అవకాశాలు ఉన్నా.. ఇప్పటి వరకు వీటిని ఆచరణలో పెట్టే నాథుడు కరువయ్యాడు. కళా రంగానికే కాక ఎన్నో ప్రాముఖ్యతలకు నిలయమైన తెనాలిలో పర్యాటక శోభ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. అయితే ఆ ఆలోచన చెరిపి వేస్తూ ఒక అందమైన పర్యాటక హబ్‌గా తెనాలిని తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు.


కాల్వల మ్యాప్‌ను పరిశీలిస్తున్న టూరిజం జీఎం నాగేశ్వరరావు, సబ్ కలెక్టర్ సంజన సింహా తదితరులు

ఆక్రమణలు, ఆటంకాలు తొలగిస్తే..

వైకుంఠపురం గుడి దగ్గర నుంచి వీఎస్ఆర్ కళాశాల వరకు నిజాంపట్నం కాల్వ ఒకటిన్నర కి.మీ పొడవు ఉంటే దీనిలో కొంత మేర స్పీడ్ బోట్లు, మరికొంత ప్రదేశంలో నెమ్మదిగా వెళ్లే పెడల్ బోట్లను ఏర్పాటు చేయాలనేది పర్యాటక శాఖ ఆలోచన. ఇది జరగాలంటే కాల్వపై ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఉంది. ఈ కాల్వకు ఇరువైపులా ఉండాల్సిన వెడల్పు లేకుండా కొన్నిచోట్ల శాశ్వత ప్రతిపాదికన గోడలు కట్టి కొన్ని వ్యాపారాల నిర్వహణ కోసం ఆక్రమణలకు పాల్పడ్డారు. స్పీడు బోటు షికారు సాధ్యం కావాలంటే వీటిని తొలగించి కాల్వను వెడల్పు చేయాల్సిందే. ముఖ్యంగా కొత్త వంతెన, మార్కెట్ వంతెన, రైల్వేస్టేషన్ వంతెన, వీఎస్ఆర్ కళాశాల ఎదురు ఉన్న వంతెనల దగ్గర చిన్న, పెద్ద వ్యాపారులు కాల్వల్లోకి ఆక్రమించేసి మరీ నిర్మాణాలు చేసేశారు. అప్పట్లో వీటిని అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ శాఖ రాజకీయ, ఇతర కారణాలతో వదిలి వేసింది. ఇదిలా ఉంటే వార్ఫ్ కట్టపై టింబర్ డిపోలు దశాబ్దాలు తరబడి ఉంటూ వచ్చాయి. గతంలో ఆటోనగర్ ఏర్పాటు అయ్యాక వీరందరిని అక్కడికి తరలి పోవాలని ఆదేశించినా రాజకీయ ప్రమేయంతో చాలా వరకు కట్టపైనే ఉండిపోయారు. వారి లీజు అనుమతులు కొన్ని ఇప్పటికే పూర్తి అయిపోతే మరికొందరు పొడిగించుకుంటూ వస్తున్నారు. అయితే వీటి విషయంలో నీటి పారుదల శాఖ ఏం నిర్ణయం తీసుకుంటుంది అనే దానిపై పర్యాటక కల నెరవేరే విషయం ఆధారపడి ఉంది.

ఏపీ టూరిజం శాఖ జీఎం నాగేశ్వరరావు, జిల్లా టూరిజం శాఖ అధికారి శ్రీరమ్య, మరికొందరు పర్యాటక శాఖకు చెందిన సభ్యులు, సబ్ కలెక్టర్ సంజన సింహాతో కలసి కాల్వలను పరిశీలించారు. పట్టణం మధ్య నుంచి తూర్పు, పశ్చిమ, నిజాంపట్నం కాల్వలు ప్రవహిస్తుంటే వీటిలో నిజాంపట్నం కాల్వ బోటు షికారుకు అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు. ఈ చానల్ కింద కేవలం 22,124 ఎకరాలు మాత్రమే సాగు అవుతుండటంతో నీటి విడుదలకు సంబంధించి సమస్యలు కూడా తక్కువగానే ఉంటాయి. సాగుకు అవసరమైన నీటిని వదులుతూనే బోటు షికారు కోసం అవసరమైన నీటిమట్టం నిర్వహించేందుకు అవకాశం కూడా ఉంది. దీనికి తోడు పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులను తీర్చిదిద్దేందుకు వార్ఫ్ కట్ట అనుకూలంగా ఉండటంతో ఈ కాల్వపై బోటు షికారు ఆసక్తికరంగా ఉంటుందని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు వైకుంఠపురం వంతెన దగ్గర నుంచి వీఎస్ఆర్ కళాశాల ఎదురు ఉన్న వంతెన వరకు ఒకటిన్నర కిలోమీటర్ల పొడవు నిజాంపట్నం కాల్వను అధికారుల బృందం పరిశీలించింది. బోట్లు ఆపి ఎక్కేందుకు ఎక్కడ అనుకూలంగా ఉంది. ఫుడ్ కోర్టు, గార్డెనింగ్ చేసేందుకు ఏ ప్రాంతాన్ని ఎంపిక చేయాలి, మరింత ఆకర్షణీయతను పెంచేలా గ్లాస్ బ్రిడ్జ్ వంటి వాటిని ఎక్కడ నిర్మిస్తే బాగుంటుంది అనే అంశాలకు సంబంధించి ప్రాంతాల వారీ పరిశీలన చేశారు. నిజాంపట్నం కాల్వకు నీటి విడుదలకు సంబంధించి దుగ్గిరాలలో ఉన్న లాకులను ఈ బృందం సందర్శించింది. నీటి విడుదల తీరు, ఎంతవరకు నీటి మట్టాన్ని నిర్వహించవచ్చనే అంశాలను కూడా పరిశీలించారు. ఆదివారం ట్రయల్ రన్ కింద ఒక పర్యాటక బోటును విజయవాడ నుంచి తీసుకువచ్చి నిజాంపట్నం కాల్వలో పర్యటించడం ద్వారా పూర్తి అంచనాకు రావాలని పర్యాటక బృందం నిర్ణయించింది.

విద్యుత్ సరఫరాలో..

అంతరాయాలపై దృష్టిసారించాలి


మాట్లాడుతున్న సీఎండీ పుల్లారెడ్డి, డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, వెంకటేశ్వర్లు

● సెక్షన్ స్థాయిలో సూర్యఘర్ కనెక్షన్‌లు పెంచాలి
● సమస్యలుంటే నేరుగా కలవొచ్చు
● ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

గుంటూరు, జూలై 11(ఆంధ్రజ్యోతి): విద్యుత్ సరఫరాలో లోవోల్టేజ్ సమస్యలు ఎక్కడా ఉండకూడని.. వినియోగదారుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాకూడదని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ (సీఎండీ) పి.పుల్లారెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. గుంటూరు సంగడిగుంటలోనున్న విద్యుత్ భవన్‌లో గుంటూరు సర్కిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పుల్లారెడ్డి, టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణ యాదవ్ సర్కిల్ పరిధిలోని డివిజన్‌లు, సబ్ డివిజన్‌ల వారీగా వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రధానంగా పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజల్లో మరింత విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం దరఖాస్తుల దశలో ఉంటున్నారని, సెక్షన్ స్థాయిలో కనీసం పది మంది అయినా సోలార్ పలకలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది భవిష్యత్తు అవసరమని, దీనిలో వెనుకబడుతున్నామని, మరింతగా ప్రచారం కల్పించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకొనేలా చొరవ చూపాలని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలపై దృష్టి సారించాలన్నారు. అవసరాలకు అనుగుణంగా స్టోర్‌లో పరికరాలున్నాయని, ఎటువంటి సమస్యలున్నా నేరుగా తమను కలవవొచ్చని సీఎండీ తెలిపారు. వ్యవసాయ కనెక్షన్‌ల మంజూరులో నిర్లక్ష్యం వద్దని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్‌ను తగ్గించాలని, నిర్వహణ పక్కాగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఫైనాన్స్ డైరక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, సీజీఎం రామ్‌దాస్, గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్, గుంటూరు టౌన్-1, తెనాలి డివిజన్‌ల ఆపరేషన్ ఈఈలు టి.శ్రీనివాసబాబు, చిరంజీవి, పలువురు ఏడీఈలు, ఏఈలు, జేఏవోలున్నారు. అనంతరం గుంటూరు శివారులోని అడవి తక్కెళ్ళపాడు టిడ్కో సముదాయం వద్దనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను సీఎండీ పుల్లారెడ్డి, డైరక్టర్ మురళీకృష్ణయాదవ్ పరిశీలించారు. నగరంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అధికారులు మరింత కృషి చేయాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరి బకాయి రాబట్టాలి

మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తన స్పిన్నింగ్ మిల్లులకు సంబంధించి విద్యుత్ శాఖకు బకాయిపడిన రూ. 42 కోట్లు వెంటనే రాబట్టాలని ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డికి ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుభాని విజ్ఞప్తి చేశారు. సంగడిగుంటలోని విద్యుత్ భవన్‌కు విచ్చేసిన సీఎండీని కలిసిన సుభాని ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. మద్దాళి గిరి నుంచి విద్యుత్ బకాయిలను అధికారులు చట్టప్రకారం రాబట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్యులకు ఒక న్యాయం, అధికారం ముసుగులో బకాయిలు చేసిన వారికి ఒక న్యాయం ఉండకూడదని కోరారు.


సీఎండీకి వినతిపత్రం అందజేస్తున్న సుభాని

స్టీమ్ రైస్‌తో 'రీ సైక్లింగ్'కు చెక్!

● రేషన్‌లో స్టీమ్ రైస్ పంపిణీ చేయాలి
● అప్పుడే దారి మళ్లింపు తగ్గే అవకాశం
● సన్న రకాల సాగు, దిగుబడి పెంచాలి
● ఎరువు విచ్చలవిడి వినియోగంతో.. వరిలో నాణ్యత నానాటికీ తగ్గుతోంది
● ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు సత్యనారాయణ


డాక్టర్ పీవీ సత్యనారాయణ

గుంటూరు సిటీ, జూలై 11(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం రీసైక్లింగ్ జరగకుండా ఉండాలంటే.. కార్డు దారులకు స్టీమ్ రైస్ పంపిణీచేయడం మంచిదని.. ఇలా చేస్తే బియ్యం రీ సైకిలింగ్‌కు అవకాశం ఉండదని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ పీవీ సత్యనారాయణ తెలిపారు. మధ్యస్థ సన్న రకాలకు చెందిన వరి ధాన్యాన్ని స్టీమ్ రైస్‌గా మార్చటం వల్ల బియ్యం నాణ్యత కూడా పెరుగుతుందని, తినేందుకు కూడా బాగుంటుందని చెప్పారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. తినేందుకు యోగ్యమైన స్టీమ్ రైస్‌ను పంపిణీ చేయటం ద్వారా బియ్యం దారి మళ్లింపు సమస్యకు కూడా పరిష్కారం అవుతుందని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రస్తుతం ఇస్తున్న బియ్యం నిల్వ ఉంచిన ధాన్యం నుంచి కాకుండా, కోత కోసిన వెంటనే నూర్పి మిల్లు ఆడించి అందిస్తున్నారని చెప్పారు. దీంతో బియ్యం సరిగ్గా మగ్గక అన్నం వండినప్పుడు ముద్ద కావటం, రుచిగా లేకపోవడం, వెంటనే మెత్త పడటం జరుగుతుందన్నారు. గత 20 ఏళ్ల కాలాన్ని కొలమానంగా తీసుకుంటే సన్న రకం బియ్యం వాడే సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 55 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తుండగా, కేవలం 15 లక్షల ఎకరాల్లో మాత్రమే సన్న రకాలు పండిస్తున్నారని చెప్పారు. దీనిలో కేవలం 25 లక్షల టన్నుల బియ్యం మాత్రమే ఉత్పత్తి అవుతోందని తెలిపారు. మిగిలిన 40 లక్షల ఎకరాల్లో మధ్యస్థ, సన్న రకాలు, సన్నని పొడవు రకాలు, దొడ్డు రకాలు సాగు చేస్తున్నారని చెప్పారు. ఇలా 60 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతోందని తెలిపారు. ఆ 60 లక్షల టన్నులలోని ఎంటీయు-1121, ఎంటీయు-7029, ఆర్‌జీఎల్-2537, ఎంటీయు-1318, ఎంటీయు-1061, ఎంటీయు-1064 రకాలకు చెందిన సుమారు 30 లక్షల టన్నుల బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్నారని డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. మిగిలిన 30 లక్షల టన్నులు ఉప్పుడు బియ్యం, ఇడ్లీ రవ్వగా మార్చడం ద్వారా ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఎగుమతి చేస్తున్నారని చెప్పారు.

మధ్యస్థ సన్న రకాలే అనుకూలం...

రాష్ట్రంలో విస్తృతంగా సాగవుతున్న ఎంటీయు-1124(శ్రీ ధృతి), ఎంటీయు-1318, ఎంటీయు-7029(స్వర్ణ), ఎంటీయు-1061(ఇంద్ర), పీఎల్‌ఏ-1100(బడవ మసూరి), ఆర్‌జీఎల్-2537(శ్రీకాకుళం సన్నాలు), ఎంటీయు-1064(అమర), ఎంటీయు-2761, బీపీటీ-3291 మధ్యస్థ రకాలు తినేందుకు చాలా అనుకూలమని డాక్టర్ సత్యనారాయణ చెప్పారు. నిజానికి ఈ రకాలు తక్కువ పురుగు మందులు వాడి సాగు చేస్తారని తెలిపారు. కాకపోతే ధాన్యం మూడు నుంచి నాలుగు నెలలు నిల్వ ఉంచి బియ్యం ఆడించి వాడుకోవాలని సూచించారు.

ఎరువుల వాడకం ప్రమాదకరంగా మారింది

ఎక్కువ దిగుబడుల కోసం రైతులు విచక్షణా రహితంగా ఎరువులు వాడటంపై డాక్టర్ సత్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కువగా నత్రజని, తక్కువగా పోటాష్ వాడటం వల్ల వరి గింజ నాణ్యత తగ్గుతుందన్నారు. వరిలో సమగ్ర ఎరువుల యాజమాన్యంతో పాటు పచ్చిరొట్ట సాగు, చిరు పొట్ట దశలో పోటాష్ ఎరువును ఎకరానికి 15 నుంచి 20 కిలోలు విధిగా వాడటం వల్ల బియ్యం నాణ్యత పెరుగుతుందని సత్యనారాయణ పేర్కొన్నారు.

సన్న రకాలకు దోమ కాటు పోటు

ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్న బీపీటీ-5204(సాంబ మసూరి/కర్నూలు సోనా) అన్ని ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో సాగు కాక పోవటానికి దోమ కాటు కూడా ఒక కారణమని సత్యనారాయణ వెల్లడించారు. దీంతో, ఈ రకాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయని తెలిపారు. వాటిని ఎక్కువ ప్రాంతాల్లో సాగు చేసేందుకు వీలుగా యూనివర్సిటీ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

విస్తారంగా సాగుచేసినారు.!

● లాభదాయకంగా వరినారు పెంపకం ● గురువుమెరక భూములు ప్రసిద్ధి


కర్లపాలెం మండలంలోని గరువు మెరక భూముల్లో నారుమడి సాగు

బాపట్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : వరినారు పెంపకానికి గరువు మెరక భూములు ఎంతో ప్రసిద్ధి. దశాబ్దాలుగా గుంటూరు, పల్నాడు జిల్లాలకు సంబంధించిన రైతులు ఈ ప్రాంతంలో పెంచిన వరినారు కొనుగోలు చేసి.. తీసుకెళ్లి నాట్లు వేయడం జరుగుతుంది. ఈ ప్రాంతంలోని రైతులు నారు పెంచి సెంట్లు లెక్కన విక్రయిస్తారు. లేకుంటే ఆయా ప్రాంతాలు నుంచి వచ్చే రైతులు బాండు రాసుకొని ఇక్కడ రైతుల ద్వారా నారు పెంచుతారు. గతంలో బుంగపోత కార్మికులు నారు ఎక్కువగా పెంచేవారు. దొరువులు ఉపయోగించి బుంగపోత పోసి నారు పెంచే సన్న, చిన్నకారు రైతులు నేడు విద్యుత్ మోటార్ల ద్వారా ఎకరాలలో నారు పెంచుతున్నారు. బాండు రాసుకొని కావాల్సిన విత్తనాలు ఇక్కడ రైతులకు.. ఇస్తే 30 నుంచి 40 రోజులు నారు పెంచి.. మోపులు కట్టి వాహనంపై వేస్తారు. ఈ విధంగా చేస్తే సెంటు నారుమడికి రూ.1,200 నుంచి రూ.1,300 చొప్పున తీసుకుంటున్నారు. ఈ ఏడాది కూడా నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలతోపాటు చెరుకుపల్లి మండలంలో విస్తారంగా నారుమడులు వేశారు. ధరివాదకొత్తపాలెం, కొండుభొట్లపాలెం, నందిరాజుతోట, నల్లమోతువారిపాలెం, పాతనందాయపాలెం, కొత్తనందాయపాలెం, ఎం.వి.రాజుపాలెం, ఏట్రవారిపాలెం, యాజలి, దిండువారిపాలెం, రెడ్డిపాలెం, చందోలు, రాంభొట్లపాలెం, చెరుకుపల్లి తదితర ప్రాంతాలలో ఇప్పటికే నారు పోశారు. ఎక్కువ మంది బీపీటీ రకాల నారు పోయగా కొంతమంది రైతులు ఎంటీయూ 1262, 1224, 1282 రకాల నారు కూడా పెంచుతున్నారు. కాల్వలకు నీరు వచ్చిన వెంటనే ఆయా ప్రాంతాల రైతులు వచ్చి ఇక్కడ నారు కొనుగోలు చేయడం లేదా బాండు ద్వారా పెంచుతున్న రైతులు తీసుకెళ్లడం జరుగుతుంది.

సహాయకులకు జీజీహెచ్ గేట్ పాస్ తప్పనిసరి


మాట్లాడుతున్న డాక్టర్ రమణ యశస్వి

గుంటూరు మెడికల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సమగ్రాస్పత్రి(జీజీహెచ్)లో ఏర్పాటు చేసిన నూతన సెక్యూరిటీ పాలసీ ప్రకారం రోగుల పక్కన ఉండే సహాయకులకు తప్పనిసరిగా గేట్ పాస్ ఉండాలని సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. శుక్రవారం రోగులు, వారి సహాయకులతో నిర్వహించిన 'మీ కోసం ' కార్యక్రమంలో ఆసుపత్రిలో నియమనిబంధనలను ఆయన వివరించారు. ఆసుపత్రి పరిసరాల్లో దొంగతనాల నివారణకు, అపరిచితుల సంచారం కట్టడి చేసేందుకు రోగుల సహాయకులకు గేట్ పాస్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పాస్ ఉంటేనే వారిని వార్డులోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ బీవీ రావు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది గడ్డి మందు, పాము కాటుతో చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రికి వస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. జాగృతి సేవ సంస్థ ప్రతినిధి నాగరాజకుమారి పేద రోగులకు ఉచిత బియ్యం పంపిణీ చేశారు.

స్మార్ట్‌మీటర్లపై రేపు అవగాహన సదస్సు

తాడేపల్లి టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13న ఆదివారం విజయవాడలోని దాసరి భవన్‌లో స్మార్ట్ మీటర్లు వద్దు.. ట్రూ అప్ చార్జీల రద్దు పేరుతో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల రాష్ట్ర సదస్సు జరుగుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి తెలిపారు. తాడేపల్లి అమరారెడ్డి భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అదాని కంపెనీ విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ చార్జీల బాదుడు మొదలెట్టిందన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలకు జరిగే నష్టాల గురించి వారిని చైతన్య వంతులు చేయాలన్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో కాలనీ వాసులు, రైతులు స్మార్ట్ మీటర్ల బిగింపును వ్యతిరేకిస్తున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల చార్జీలు వినియోగదారుడు భరించలేరన్నారు. ఇప్పటికే విద్యుత్ ట్రూ అప్ చార్జీలతో వినియోగదారుడు అల్లాడుతున్నాడని పేర్కొన్నారు. ఈ సదస్సులో స్మార్ట్‌మీటర్లపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. వామపక్ష ప్రజా సంఘ నేతలు పాల్గొంటున్నారని చెప్పారు. వెంకటేశ్వర్లు, నవీన్, బర్నబాస్, విజయభాస్కరరెడ్డి, దుర్గారావు, బాబూరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్లలో అస్తవ్యస్తంగా తయారైన అంగన్‌వాడీ కేంద్రాలను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నారు. కేంద్రాలకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి ఇస్తున్నారు. ఈ క్రమంలో సరుకులు పక్కదారి పడుతున్నాయని, లబ్ధిదారులకు సరిగా అందడం లేదనే విమర్శలు ఉన్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ముఖ ఆధారిత హాజరు విధానం తీసుకొచ్చింది. సరుకులు అందించే సమ యంలో ఫోన్ ద్వారా ముఖ హాజరు, ఓటీపీ నమోదు చేసే విధానం అమలు చేస్తోంది.

సవాళ్లను అధిగమిస్తేనే

వైసీపీ ప్రభుత్వం 2019లో అంగన్‌వాడీలకు ఫోన్‌లు అందించింది. అవి ఎక్కువ శాతం సక్రమంగా పని చేయడం లేదు. నెలకు సమకూరుస్తున్న 2 జీబీ డేటా సరిపోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో నెట్ సరిగా అందక.. సరుకులు అందించడం సవాల్‌గా మారింది. కేంద్రాలకు వచ్చే లబ్ధిదారుల ఫోన్‌లలో బ్యాలెన్స్ లేకపోవడంతో ఓటీపీ సమస్యలు తలెత్తుతున్నాయి. గంటల తరబడి సమయం వృథా కావడంతో.. పిల్లలకు పాఠాలు చెప్పే సమయం ఉండటం లేదు. సమస్యలు అధిగమించేలా అధికారులు చొరవ చూపాలని అంగన్ వాడీ కార్యకర్తలు కోరుతున్నారు.



ప్రతి ఒక్కరికీ పోషణ అందేలా..

● ఐసీడీఎస్‌లో లబ్ధిదారుల ముఖ ఆధారిత హాజరు
● సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు
● పోషణ్ ట్రాక్ యాప్‌లో వివరాల నమోదు

పోషణ ట్రాకింగ్..

అంగన్ వాడీ కేంద్రాల్లో ముఖ ఆధారిత హాజరు విధానం పక్కాగా అమలు చేస్తున్నారు. ఈ మేరకు కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. కేంద్రాల్లో మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులు ఎంత మంది ఆహారం తీసుకుంటున్నారో తప్పనిసరిగా నమోదు చేయాలి. వీరి కోసం పోషణ్ ట్రాక్ యాప్ అందుబాటులోకి తీసుకు వచ్చారు.

అంగన్‌వాడీ మెనూ ఇలా..

గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీల్లో నెలకు బియ్యం మూడు కేజీలు, కంది పప్పు కేజీ, అర కిలో నూనె, 25 కోడి గుడ్లు, ఐదు లీటర్ల పాలుతో పాటు కిట్ ఇస్తారు. ఈ కిట్‌లో రెండు కేజీల రాగి పిండి, కేజీ అటుకులు, 250 గ్రాముల చిక్కీలు, కర్జూరం, బెల్లం ఇస్తున్నారు. ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులకు రెండున్నర కేజీల బాలామృతం ప్యాకెట్, రెండున్నర లీటర్ల పాలు, 20 కోడిగుడ్లు అందిస్తారు. మూడేళ్ల నుంచి ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు రోజూ ఒక గుడ్డు, వంద మిల్లీలీటర్ల పాలు అందిస్తున్నారు.

తెనాలి అర్బన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి) : పల్నాడును పాలించిన అనుగు రాజు విగ్రహాన్ని తెనాలి శిల్పులు రూపొందించారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సూచనల మేర కు అనుగురాజు విగ్రహాన్ని 700 కిలోల కాంస్యంతో సూర్య శిల్ప శాలలో తయారు చేశారు.


అనుగురాజు విగ్రహంతో శిల్పులు

పల్నాటి పౌరుషం ఉట్టిపడేలా..

అనుగురాజు విగ్రహం రూపకల్పన

పిడుగురాళ్లలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు విగ్రహ కమిటీ సభ్యులు తెలిపారు. శిల్పశాల నుంచి విగ్రహాన్ని పిడుగురాళ్లకు తరలించారు. శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, కమిటీ సభ్యులు జనార్ధనరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ అడ్మిషన్లను వెంటనే ప్రారంభించాలి


ఉన్నత విద్యామండలి చైర్మన్ మధుమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నేతలు

మంగళగిరి సిటీ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కె.భాస్కర్ కోరారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరిలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ మధుమూర్తిని కలిసి విద్యా రంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. భాస్కర్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా డిగ్రీ అడ్మిషన్లపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం సరైన విధానం కాదన్నారు. దీన్ని అవకాశంగా తీసుకుని ప్రైవేటు కళాశాలలు ముందస్తుగా విద్యార్థులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయని, తద్వారా ఎక్కువ శాతం మంది విద్యార్థులు ప్రైవేటు కళాశాలల్లో చేరే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అడ్మిషన్లలో జాప్యం చోటుచేసుకోవడంతో ఫలితాలు ఆలస్యంగా రావడం, ఏపీపీజీ సెట్, ఐసెట్ వంటి ఉమ్మడి పరీక్షలు వాయిదా పడడం, రాష్ట్రీయ, కేంద్రీయ విద్యాలయాల్లో చదవాలనుకునే విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం సింగిల్ మేజర్ విధానాన్ని తీసుకువస్తే కూటమి ప్రభుత్వం డబుల్ మేజర్ విధానాన్ని తీసుకువస్తున్నట్లు ప్రకటించిందని, దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిగ్రీ అడ్మిషన్లకు తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఆన్‌లైన్ అడ్మిషన్ల విధానాన్ని రద్దు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న డిగ్రీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజేష్, ఉపాధ్యక్షుడు ఎస్.మహర్షి, నేతలు రమణ, శంకర్, ప్రసాద్, అస్లాం, తేజ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

14 గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారుల దాడులు

చిలకలూరిపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని 14గ్రామాలలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. 29 బృందాలుగా దాడులలో పాల్గొన్న అధికారులు అనధికారికంగా అధికలోడు విద్యుత్ వినియోగిస్తున్న 58 సర్వీసులను గుర్తించి రూ.1,85,600 జరిమానా విధించారు. సీఆర్‌డీఏ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలో గుంటూరు టౌన్ 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.ఏడుకొండలు, డీపీఈ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీహెచ్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గురునాథరావు, మల్లికార్జునప్రసాద్, రవికుమార్, 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు దాడులలో పాల్గొన్నట్టు చిలకలూరిపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.అశోక్‌కుమార్, గణపవరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వీరేంద్ర కుమార్ తెలిపారు.

నివేశ స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి

వినుకొండ, నాదెండ్ల, నూజెండ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన నిరు పేదలు ఇంటి నివేశ స్థలాలకు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వినుకొండ తహసీల్దార్ సురేష్, నాదెండ్ల తహసీల్దార్ ఎస్.చంద్రశేఖర్, నూజెండ్ల తహసీల్దార్ జి.రమేష్‌కుమార్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. మండలంలోని అర్హులైన నిరుపేదలు, సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్జీతో పాటు కుటుంబ రేషన్‌కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫొటోలతో దరఖాస్తుకు జతపరచాలని వారు సూచించారు. నూజెండ్ల తహసీల్దార్ ఉప్పలపాడులో జరిగిన రీసర్వే, రికార్డుల కంప్యూటరీకరణను పరిశీలించి పలు సూచనలు చేశారు.

15నుంచి ఆధార్ సేవలు

వినుకొండ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నూతన ఆధార్‌కార్డులు నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ చేయడం, ఆధార్‌కార్డు డౌన్‌లోడ్, కలర్‌ప్రింట్ తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.

పోలేరమ్మకు ఆషాడమాసం పూజలు

వినుకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోలేరమ్మ అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి శాకాంబరి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మహిళలు పొంగళ్లు నిర్వహించి నూతన వస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. దేవాలయ నిర్మాణానికి ప్రజలు ముందుకు రావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు పిలుపునిచ్చారు.

గుండెపోటుతో డ్రైవర్ మృతి

నాదెండ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరంలో ఒక లారీ ట్రైలర్ డ్రైవర్ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఎన్‌టీఆర్ జిల్లా తిరువూరు మండలం వావిలాల గ్రామానికి చెందిన వీరభద్రరావు (60) చిలకలూరిపేటకు చెందిన లారీ ట్రైలర్‌కు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం నరసరావుపేటలోని ఒక యంత్రాన్ని లోడు చేసుకొని గణపవరం గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం ఆ యంత్రాన్ని దించాల్సిన కూలీలు రాలేదు. ఈ క్రమంలో తన యజమానికి ఫోన్‌చేసి తనకు ఆరోగ్యం బాగా లేదని తెలిపాడు. సమీపంలోని దుకాణంలో గ్యాస్ సమస్యకు మందు తీసుకొని నీటిలో కలుపుకొని తాగి లారీలోనే విశ్రాంతికి ఉపక్రమించాడు. 11:30గంటల సమయంలో యజమాని ఫోన్‌చేయగా వీరభద్రరావు ఫోన్ స్విచ్ఛాఫ్‌లో ఉంది. అనంతరం యజమాని అక్కడకు వచ్చి చూడగా లారీలో వీరభద్రరావు మృతిచెంది ఉన్న విషయాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు, నాదెండ్ల పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ పుల్లారావు ఆయన కుమారుడికి ఫోన్‌చేసి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

క్లుప్తంగా...

● వినుకొండ టౌన్, బొల్లాపల్లి, ఈపూరు జూలై 11 (ఆంధ్రజ్యోతి): వినుకొండ నియోజకవర్గంలో ఫీడర్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సఫరా నిలిపి వేస్తున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, బొల్లాపల్లి మండల విద్యుత్ ఏఈ వెంకటరావు, ఈపూరు మండల ఏఈ ఎస్.గాంధీ బాబు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

● ఈపూరు: మండలంలోని గోపువారి పాలెం నూతన భవన నిర్మాణం కోసం రూ.32లక్షలు నిధులు మంజూరైనట్లు సర్పంచ్ గోనుగుంట్ల శ్రీనివాసరావు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ రూ.25లక్షలు ఉపాధి హామీ పథకం నిధులు ఏడు లక్షలు ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు.

● నూజెండ్ల: ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రజలను అవగాహన కల్పించి సురక్షితమైన తాగునీరు తాగేలా చూడాలని జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి డాక్టర్ గిరిధర్ అన్నారు. స్థానిక వైద్యశాలలో శుక్రవారం స్థానిక వైద్యశాలలో సీహెచ్‌వోలు, ఎంఎల్‌హెచ్‌పీలకు ఫ్లోరోసిస్ వ్యాధివల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.

● నాదెండ్ల: మండలంలోని గణపవరం గ్రామ టీడీపీ అధ్యక్షుడిగా కెల్లంపల్లి అచ్చయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని అన్నివర్గాలను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయనకు ప్రత్తిపాటి సూచించారు. అచ్చయ్యను పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జి.శ్రీనివాసరావు, బి.సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు, పి.శేషగిరిరావు తదితరులు అభినందించారు.

రైతుల పేరిట రాజకీయం చేయడం తగదు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): రైతుల పేరిట వైసీపీ నాయకులు రాజకీయం చేయడం తగదని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. వినుకొండ పట్టణంలోని 9వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ ఐదేళ్ల పాలనలో వ్యవస్థలను నాశనం చేయడం, ప్రజలను వేధించడం తప్ప చేసింది శూన్యమన్నారు. ఐదేళ్ల వారి అరాచకాలు ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధే తమ సుపరిపాలనకు నిదర్శమన్నారు. చిన్న కాంట్రాక్టర్లను వేధించారని విమర్శించారు. 2014-2019 మధ్య కాలంలో జరిగిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల రూ.250



9వ వార్డులో కరపత్రాలను పంపిణీ చేస్తున్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ చైర్మన్ మక్కెన

కోట్లు బిల్లులు క్లోజ్ చేయడం వారి దుర్మార్గానికి నిదర్శనమన్నారు. 3.5లక్షల మంది చిన్న కాంట్రాక్టర్లపై కక్ష కట్టి బిల్లులను నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చెల్లించనుందన్నారు. వినుకొండ పట్టణానికి తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.210కోట్లు తెచ్చామని, త్వరలో ఇంటింటికి కనెక్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. రామలింగేశ్వర స్వామి ఘాట్ రోడ్డు, తారురోడ్డు, గుడి అభివృద్ధితో పాటు వినుకొండను పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే పనులను చేపడతామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి నగదు చెల్లించని పక్షంలో ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం రాత్రి సరికొండపాలెం తండాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఎలిశెట్టి నరసింహారావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, గోవిందు నాయక్, హనుమా నాయక్, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో సమస్యలను పరిష్కరిస్తాం

ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): సకాలంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రజావేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలు వద్ద నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, రంగిశెట్టి రామకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: నరసరావుపేట పట్టణంలో 31, 32 వార్డులలో టీడీపీ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. బరంపేట వినాయకుని గుడి జెండా చెట్టువద్ద ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగారు. ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి



కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, కోటేశ్వరరావు తదితరులు

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నియోజకవర్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్, వాసిరెడ్డి రవీంద్ర, అబ్దుల్ గఫార్, బీజేపీ సమన్వయకర్త రంగిశెట్టి రామకృష్ణ, షేక్ మన్నాన్ షరీఫ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

యూనిఫాం కిట్లు పంపిణీ

నరసరావుపేట టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మూడో వార్డులో సిలోమాన్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు యూనిఫాం కిట్ల పంపిణీ జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు హాజరై విద్యార్థులు యూనిఫామ్ కిట్లను అందజేశారు. ఎమ్మెల్యే విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి, భోజన సదుపాయాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయగుప్త, ఆర్.రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

● అక్రమాలపై డీఆర్పీలు, గ్రామస్థుల ఫిర్యాదు



ఉపాధి సిబ్బందిని విచారిస్తున్న డ్వామా పీడీ లింగమూర్తి

శావల్యాపురం, జూలై 11 (ఆంధ్రజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరంలో శావల్యాపురం మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులపై నిర్వహించిన 18వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రజావేదికను నిర్వహించారు. డ్వామా పీడీ సిద్దలింగమూర్తి, జిల్లా విజిలెన్స్ అధికారి ఇరాలాల్, ప్రోగ్రాం మేనేజర్, రాష్ట్ర పరిశీలకులు ఈశ్వర్, జూనియర్ క్వాలిటీకంట్రోల్ అధికారి ప్రభాకర్ పాల్గొని గ్రామాల్లో డీఆర్పీలు చేసిన తనిఖీల వివరాలు పరిశీలించారు. డీఆర్పీల తనిఖీల్లో గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో పలు అక్రమాలు వెలికిచూశాయి. అవకతవకలపై డీఆర్పీలు ప్రజావేదికలో అధికారుల దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన డ్వామా పీడీ లింగమూర్తి ఉపాధిపనుల్లో అక్రమాలు జరుగుతుంటే మీరేమి చేస్తున్నారని ఏపీవో, టీఏలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటుపాలెంలో జరిగిన ఉపాధి పనుల్లో చాలా అవకతవకలు జరిగాయని ఇన్‌చార్జి సర్పంచ్ మద్దినేని ఆంజనేయులు, మరికొందరు గ్రామస్థులు ప్రజావేదికలో డ్వామా పీడీకి ఫిర్యాదు చేశారు. గ్రామంలో లేనివారికి, మంచం పట్టినవారికి అక్రమంగా మస్టర్‌లు వేశారని పీడీకి తెలిపారు. సర్పంచ్‌నైన తనను కూడా పిలువకుండా గ్రామసభను నిర్వహించారని డ్వామా పీడీతో ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పీడీ పంచాయతీ కార్యదర్శిని విచారించి మందలించారు. గతంలో గ్రామంలో నిర్వహించిన ఉపాధిహామీ పనుల్లో కూడా విపరీతంగా అక్రమాలు జరిగాయని గ్రామానికి చెందిన అన్నవరపు నరేంద్ర, కొందరు డ్వామాపీడీకి తెలిపారు. ఏపీడీ బూసిరెడ్డి, ఎంపీడీవో సీతారామయ్య, ఎస్సార్పీ ఆవులయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 54.72లక్షల పనిదినాలు కల్పించాం: డ్వామా పీడీ

జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లావ్యాప్తంగా కూలీలకు 54.72 లక్షల పనిదినాలు కల్పించామని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి అన్నారు. శావల్యాపురం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ నెలాఖరునాటికి 45లక్షల పనిదినాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా కేటాయించగా దాన్ని అధిగమించామన్నారు. పల్లెపండుగ కార్యక్రమంద్వారా 538 గోకులం షెడ్లు నిర్మాణాలు పూర్తిచేసి పనులు చేసినవారికి 6.20కోట్లు బిల్లులు కూడా చెల్లించామన్నారు. ప్రభుత్వం జిల్లాకు మరో 912 గోకులం షెడ్లను మంజూరు చేసిందన్నారు. ఉపాదిహామీ కూలీలకు మే 10వతేదీ వరకు వేతనాలు చెల్లించామన్నారు. హార్టికల్చర్ ద్వారా 2వేలఎకరాల్లో ఉద్యానవన పంటలు వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా కేటాయించగా 600ఎకరాలు పూర్తి చేశామన్నారు. ఉపాది అక్రమాలకు అడ్డుకొనేందుకే ప్రభుత్వం సామాజిక తనిఖీలను పటిష్టంగా నిర్వహిస్తుందని, సామాజిక తనిఖీలను పారదర్శకంగా నిర్వహించి ఉపాధి సిబ్బందికి మునుపెన్నడూ లేనంతగా రికవరీలు కూడా విధిస్తుందన్నారు.

రావిపాడులో వివాహిత బలవన్మరణం

నరసరావుపేట రూరల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావిపాడులో వివాహిత బలవన్మరణం చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. రావిపాడు గ్రామానికి చెందిన శిరీష (29) శుక్రవారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుందని బంధువులు ఆరోపిస్తున్నారు. శిరీషకు ఇద్దరు పిల్లలున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

వినుకొండ, జూలై 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపో ఆవరణలో ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డిపో అధ్యక్షులు డీజీ విన్సెంట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ సీనియర్ నాయకులు సంజీవరావు చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ ఆర్థిక అభివృద్ధికి యూనియన్ ఎంతో కృషి చేసిందని తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కోశాధికారి ఎం. పాపయ్య, జిల్లా నాయకులు సైదులు, గ్యారేజీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, రాంబాబు, బాజీ, ముజీర్, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎస్.ఎన్.రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నూజెండ్ల, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెరువు కొమ్ముపాలెం, పమిడిపాడు గ్రామాల్లో శుక్రవారం ఎంపీడీవో పీ ఉమాదేవి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులతో సమావేశమై రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు.

గొడవలు సృష్టించేందుకు యత్నిస్తున్న బొల్లా

● జనసేన నాయకుడు నాగశ్రీను

వినుకొండ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మీద అవాకులు, చవాకులు మాట్లాడిన వ్యక్తిని ఈపూరు పోలీస్‌స్టేషన్‌లో విచారణ జరిపితే దానికి తప్పు అని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎస్పీకి కంప్లయింట్ చేయడంపై వినుకొండ జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీనురాయల్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌పై తప్పుగా మాట్లాడితే విచారణ జరిపే అర్హత పోలీసులకు లేదా అని ప్రశ్నించారు. బొల్లా బ్రహ్మనాయుడు కార్యకర్తలను రెచ్చగొట్టి గొడవలను ప్రోత్సహిస్తున్నారని, యువత భవిష్యత్తును చెడగొట్టవద్దన్నారు. వినుకొండను ప్రశాంతంగా ఉంచాలని సూచించారు.

భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటేషన్ కీలకం

● లక్ష్మి కుమార్‌రెడ్డి

నరసరావుపేట టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): కృత్రిమ మేధ (ఏఐ), యంత్ర అభ్యాసం (ఎంఎల్) ప్రస్తుత డిజిటల్ యుగంలో విశేషమైన ప్రాధాన్యం పొందుతున్నాయని, భవిష్యత్తు తరం పరిశోధనలకు క్వాంటమ్ కంప్యూటేషన్ ఒక కీలక మార్గంగా ఉంటుందని జేపీ మోర్గాన్ చేజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మి కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, గౌహతి ఐఐటీ సంయుక్తంగా క్వాంటమ్ కంప్యూటేషన్‌పై రెండు వారాల ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను కళాశాలలో ప్రారంభించారు. ముందుగా ముఖ్యఅతిథి లక్ష్మికుమార్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి ఆట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున, డిప్లొమో ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక బృందాలు పాల్గొన్నారు. ఏఎంరెడ్డి కళాశాల అధ్యాపకులే కాకుండా సమీపంలోని ఇతర ఇంజనీరింగ్ కాలేజీల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో పైథాన్ విత్ ఏఐపై వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో హైదరాబాద్ ఎస్‌జె సాఫ్ట్ సొల్యూషన్స్ శుక్రవారం పైథాన్ విత్ ఏఐ అనే టెక్నాలజీ మీద వర్క్‌షాపు ప్రారంభించింది. ప్రముఖ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్లు షేక్ మొహీన్, వీ రాఘవేంద్రలు ఐటీ వరల్డ్‌లో ఏఐ మీద విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం హ్యూమన్ లైఫ్‌లో వాడుతున్న అన్ని సాఫ్ట్ అప్లికేషన్స్, మెడికల్, వ్యవసాయరంగం, ఎడ్యుకేషన్, ట్రాఫిక్ అన్ని రంగాలలో వాడుకలో ఉన్న ఏఐ అప్లికేషన్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ కె.రాజేంద్రప్రసాద్, డైరెక్టర్‌లు కె.రామకోటేశ్వరరావు, ఓగూరి నాగేశ్వరరావు, నూదా సురేష్‌బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు బిల్లులు ఇవ్వాలి: ఏవో

నరసరావుపేట రూరల్, జులై 11 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలోని విత్తనాలు దుకాణాల యాజమాన్యం అందరూ రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో తప్పని సరిగా బిల్లులు అందజేయాలని తెలిపారు. పల్నాడు జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు ఆధ్వర్యంలో నరసరావుపేట విత్తన డీలర్లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో విత్తన డీలర్లతో జగ్గారావు మాట్లాడుతూ డీలర్లందరూ విధిగా స్టాక్ రిజిస్టర్ నమోదు చేయాలన్నారు. కార్యక్రముంలో సహాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి ఐ శాంతి డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

హెపటైటిస్ నిర్ధారణ పరీక్షలు

నరసరావుపేట లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఐవీ నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు హైరిస్క్ ఉన్న వ్యక్తులకు హెపటైటిస్ బీ, సీ పరీక్షలు నిర్వహించి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్, హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యం: సీఎండీ పుల్లారెడ్డి

నరసరావుపేట లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం, అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయడమే మా లక్ష్యం అని రాష్ట్ర ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి గురువారం తెలిపారు. పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆయన గురువారం పల్నాడు జిల్లా స్థాయి సర్కిల్‌ల సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలల్లో పెండింగ్ ఉన్న 2000 వ్యవసాయ కనెక్షన్లను ఇవ్వడం, ఓవర్‌లోడ్, లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం లక్ష్యాలుగా పెట్టుకున్నామన్నారు. సమావేశంలో సాంకేతిక డైరెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.



వేలూరులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం, పింఛన్ల పంపిణీ చెల్లింపులను దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలుచేసి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా శుక్రవారం ఆయన చిలకలూరిపేట మండలంలోని మానుకొండవారిపాలెం, కుక్కపల్లివారిపాలెం, వేలూరు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ కింద అర్హత కలిగిన ప్రతి రైతుకు రూ.20వేల ఆర్థికసాయం అందించనున్నారన్నారు. వేలూరులో రూ.38 లక్షలతో మరమ్మతులు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని పునః ప్రారంభించారు. కుక్కపల్లివారిపాలెంలో రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. మానుకొండవారిపాలెంలో రూ.32 లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, సంగం డెయిరీ ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, షేక్ కరీముల్లా, కందుల రమణ, కొండ్రగుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

54 మందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, జూలై 11 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గం పరిధిలోని 54మందికి రూ.35.17లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఇక్కడి తన నివాస గృహంలో పంపిణీ చేశారు. జగన్ ముఖ్యమంత్రి కాగానే సీఎంఆర్ఎఫ్ పంపిణీని నిలిపివేసి, పేదల ఉసురుపోసుకున్నాడని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, ఎం.రవి, ఎం.శివ పాల్గొన్నారు.

సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించిన జీవీ

వినుకొండ టౌన్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి సమస్యలపై చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులుకు తమ సమస్యలపై వినతులను అందించారు. వారి సమస్యలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదును కంప్యూటర్‌లో నమోదుచేసి వివిధ శాఖ అధికారులకు పంపి వారం రోజుల వ్యవధిలో అధికారులు సమస్యలను పరిష్కరించేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా అలసత్వం వహిస్తే ఆ అధికారుల వివరాలను తనకు తెలియజేయాలన్నారు.

ఊడిన స్టీరింగ్ రాడ్డు

● రోడ్డు పక్కకు దూసుకుపోయి నిలిచిన ఆర్టీసీ బస్సు

● తృటిలో తప్పిన పెను ప్రమాదం



ఊడిన స్టీరింగ్ రాడ్డు

బొల్లాపల్లి, జూలై 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేమిడిచర్ల గ్రామ సమీపంలో శుక్రవారం వినుకొండ నుంచి మాచర్ల వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు పెనుప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్ ఊడిపోవటంతో బస్సు అదుపుతప్పి రోడ్డుపక్కకు దూసుకు వెళ్ళింది. డ్రైవర్ చాకచక్యంగా రోడ్డు పక్కన బస్సును నిలిపివేయటంతో ప్రమాద తీవ్రత తగ్గింది. ఐతే ఈ ప్రమాదంలో ప్రయాణికులు ఎవ్వరూ గాయ పడలేదు. బస్సుకు కూడా పెద్ద ప్రమాదం జరగలేదు. దీంతో ప్రయాణికులు, ఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

మహాత్మాగాంధీ వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్స

నరసరావుపేట లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మహాత్మాగాంధీ వైద్యశాలలో రెండు నెలల క్రితం 65సంవత్సరాల మహిళలకు అరుదైనమైన శస్త్ర చికిత్స చేసినట్లు వైద్యశాల నిర్వహకులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 65సంవత్సరాల వయసున్న ఓ మహిళ తీవ్రమైన తలనొప్పి మూర్ఛలతో కోమాలోకి వెళ్లి తమ వైద్యశాలకు వచ్చినట్లు ఆయన తెలిపారు. తమ డాక్టర్ల టీం ఎంతో ప్రయాసలకోర్చి శస్త్రచికిత్స నిర్వహించి ఆమెను తిరిగి సాధారణ స్థితికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. శస్త్ర చికిత్స చేసిన రెండు నెలల అనంతరం ఆమె తిరిగి నడవగలుగుతుందన్నారు. ఈ చికిత్సలో డాక్టర్ సౌమ్య, డాక్టర్ సుధీర్ చక్రవర్తి, డాక్టర్ విద్యాసాగర్ తదితరులు పాలుపంచుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ

నరసరావుపేట లీగల్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంవద్ద జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆరోగ్యశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు. ర్యాలీ డీఎం హెచ్‌వో కార్యాలయం నుంచి గడియారస్తంభం వరకు వెళ్లి అక్కడి నుంచి ఆరోగ్యశాఖ కార్యాలయం వరకు కొనసాగింది. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారిని డాక్టర్ పద్మావతి, స్టాటిస్టికల్ ఆఫీసర్ నీలకంఠేశ్వరరావు, మాస్ మీడియా ఆఫీసర్ కె.సాంబశివరావు, జిల్లా మలేరియా ఆఫీసర్ రవీంద్రరత్నాకర్ పాల్గొన్నారు.